Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 15 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 11-01-2025 పేజీలు : 12 వెల : 2/-



2లో

## సావర్కర్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు



2లో

## టికెట్ ధరలు పెంపు - రేవంత్ పై ప్రివిలేజ్ మోషన్

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- పారిశ్రామిక వేత్తలకు రేవంత్ పిలుపు ..
- రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా తీర్చిదిద్దడం కల
- కాలుష్య రహితంగా నాలుగో నగరం నిర్మాణం
- రీజినల్ రింగ్ రోడ్ ప్రణాళిక దశలో ఉంది



**హైదరాబాద్ :** తెలంగాణ అభివృద్ధికి సంబంధించి తమకు ఒక కల ఉందని, అదే రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా తీర్చిదిద్దడం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీలోని సీఐఐ జాతీయ కౌన్సిల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఇతర నగరాలకు పోటీ ఇచ్చేలా నాలుగో నగరం నిర్మాణం న్యూయర్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ తదితర నగరాలతో పోటీ పడేలా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ నిర్మించనున్నట్లు సీఎం అన్నారు. భారతదేశంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని అనుకుంటున్నామని, ఇందులో సేవా రంగం మాత్రమే ఉంటుందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 3200 ఈవీ బస్సులను ఆర్టీసీ లోకి తీసుకువస్తున్నామన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామన్నారు.

2



## నిర్మాణ రంగానికి చేయూత ఇస్తాం

- 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తాం: చంద్రబాబు
- నరేడ్కో ప్రాపర్టీ షోలో సీఎం చంద్రబాబు వెల్లడి
- ఇప్పటికే ఈ రంగానికి ₹4 లక్షల పెట్టుబడులు వచ్చాయి
- ఈ రంగంపై 34 లక్షల మంది ఆదారపడి ఉన్నారు
- రియల్ ఎస్టేట్ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాం
- కేంద్రం సహకారంతో పెద్ద ఎత్తున నిర్మాణాలు

**గుంటూరు :** పూర్తిగా పతనమైన భవన నిర్మాణ రంగాన్ని గాడిలో పెట్టేపనిలో ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.. గత అయిదేళ్లలో ఈ రంగం పూర్తిగా పతనమైందన్నారు. 34 లక్షల మందికి పైగా ఈ రంగంపై ఆధారపడి ఉన్నారని, దీంతో దీనిపై ప్రత్యేక దృష్టిపెడుతున్నామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

**అందుకే ఉచిత ఇసుక పాలసీ..**

కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారిందన్నారు. అధికారంలోకి రాగానే

మిగతా 2లో

## ఆదివాసీల హామీలను విస్మరిస్తే ప్రజాక్షేత్రంలో పోరు ఉధృతం : ఎమ్మెల్సీ కవిత



2



2లో

## ట్రంప్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురు

## కేటీఆర్ ఏమైనా ఫ్రీడం ఫైటరా.. బండి సంజయ్



2

## వాళ్లకు మాత్రమే ఈసారి ఛాన్స్: సుప్రీం కోర్టు



**హైదరాబాద్:** ఐఐటీల్లో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 మూడుసార్లు రాసుకోవచ్చని ప్రకటించి.. ఆ తర్వాత రెండుసార్లకే పరిమితం చేయడంపై పలువురు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను రెండుసార్లు రాసేలా జేఏబీ తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంది. అలాగే ఐఐటీ కాన్పూర్ ప్రకటన నేపథ్యంలో 2024 నవంబర్ 518 తేదీల మధ్య కాలంలో తమ కోర్సుల నుంచి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులకు ఉపశమనం కలిగించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్షకు వారు రిజిస్టర్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను మూడుసార్లు

మిగతా 2లో

## తెల్లవారుజామున 'షో'లా.. పునరాలోచించండి: హైకోర్టు



2

## కార్చిచ్చు ప్రళయం.. పది ప్రాణాలు బలి



**లాస్ ఏంజెలెస్ :** కార్చిచ్చు ప్రళయం ఇంకా లాస్‌ఏంజెలెస్‌ను విడిచిపెట్టడం లేదు. రాత్రీ పగలనక జ్వాలలు ఎగసిపడుతున్నాయి. వీటికి పొడిగాలులు తోడు కావడంతో ఊహించని రీతిలో మంటలు కమ్ముకుంటున్నాయి. ఇక్కడి పొగ, మంటలు, అంతరిక్షం లోని ఉపగ్రహాలకు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంతవరకు మృతుల సంఖ్య పదికి చేరింది. ఈ విషయాన్ని లాస్ ఏంజెలెస్ కౌంటీ మెడికల్ ఎగ్జామినర్ వెల్లడించారు. అయితే ఇంకా మృతులను ఇంకా గుర్తించలేదని చెప్పారు. దాదాపు 10,000 ఇళ్లు, భవనాలు, ఇతర నిర్మాణాలు బూడిదయ్యాయి. దాదాపు రూ. 12 లక్షల కోట్ల వరకు ఆస్తులకు నష్టం జరిగినట్టు అంచనా. కొత్తగా జ్వాలలు కమ్ముకొస్తుండడంతో ప్రజలు తమ నివాస ప్రాంతాలను తక్షణమే ఖాళీ చేయాలని అధికారులు

మిగతా 2లో

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా అమ్ముడవుతున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కొవడానికి హైదరాబాద్ సిద్ధమవుతుందని, వరదలు లేని నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాలనుకుంటున్నామని అన్నారు. 2050 సంవత్సరానికి అవసరమయ్యే తాగు నీటి అవసరాలకు కావాల్సిన కార్యాచరణను ఇప్పటి నుంచే ప్రారంభించామని సీఎం తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రణాళికల దశలో ఉందని చెప్పారు. 360 కి.మీ పొడవు రీజినల్ రింగ్ రోడ్ ను నిర్మిస్తున్నామని, దాని చుట్టూ రీజినల్ రింగ్ రైల్వేను ప్లాన్ చేస్తున్నామని అన్నారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మించబోతున్నామని తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందని చెప్పారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఈవీలు, సోలార్ వంటి పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటు కాబోతున్నాయన్నారు. స్కిల్స్, ఉద్యోగాల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించామని తెలిపారు.

హైదరాబాద్ ను చైనా కు ప్లస్ సిటీ గా మార్చే వ్యూహంతో ముందుకు వెళుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవుటర్ రింగ్ రోడ్ బయట ఉన్న గ్రామీణ తెలంగాణ లో వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగుల వంటి పైన దృష్టి పెడతామన్నారు. తెలంగాణ కు తీరప్రాంతం లేదని, అందుకే ఇక్కడ డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఏపీలోని బందర్ ఓడరేవు తో అనుసంధానం చేస్తూ ప్రత్యేక రహదారి తో పాటు రైల్వే కనెక్షన్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలని ,మార్కెట్లు స్వేచ్ఛగా పనిచేయాలని కోరుకుంటున్నామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమతో కలిసి రావాలని సీఎం పిలుపునిచ్చారు. పెట్టుబడులతో కలసి రండి.. అద్భుతాలు సృష్టిద్దామని అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత వ్యాపార సౌలభ్యాన్ని అందిస్తానని చెప్పారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ విద్యార్థులను తయార చేస్తామని చెప్పారు. ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు.

ఆదివాసీ యోధుడు కొమురం భీం జయంతి.. వర్ధంతిని అధికారికంగా (స్టేట్ ఫంక్షన్‌గా) నిర్వహిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి వెంటనే ఉత్తర్వుల జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఆదివాసీ సంఘాలు, నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ ప్రాంతాల్లో రవాణా, సాగు, తాగునీటి సరఫరా, తమపై నమోదైన, నమోదవుతున్న కేసులు, విద్యా, ఉద్యోగ, ఆర్థిక సమస్యలను ఆదివాసీ నాయకులు ముఖ్యమంత్రికి సోదాహరణంగా వివరించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారు లేవనెత్తిన పలు సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపారు. మరికొన్నింటి పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇది తొలి సమావేశం మాత్రమేనని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సమావేశమవుదామని ఆదివాసీ నాయకులకు సీఎం తెలిపారు.ఏడాదికి మూడు సార్లు జరిగే సమావేశాల్లో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, రాబోయే కాలంలో పరిష్కరించుకోవాల్సిన అంశాలపై చర్చిస్తామని ఆదివాసీ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయమిచ్చారు. సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళనలకు దిగవద్దని సీఎం సూచించారు.

ఆందోళనల ఫలితంగా యువకులపై కేసులు నమోదయితే భవిష్యత్‌లో అవి వారి ఉద్యోగ అవకాశాలకు గండిపెడతాయని సీఎం తెలిపారు. ఆదివాసీలపై ఉద్యమాల సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని.. ఈవిషయంలో అవసరమైతే శాసనసభలో చర్చపెట్టి తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

తాను పీసీసీ అధ్యక్షునిగా అయిన తర్వాత తొలి సమావేశం ఇంద్రవెల్లిలోనే పెట్టానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీ నాయకులకు గుర్తు చేశారు. నాటి సమావేశంలో తన దృష్టికి వచ్చిన ఇంద్రవెల్లి అమరుల స్మృతివనం ఏర్పాటు, అమరుల కుటుంబాలకు ఇళ్ల మంజూరు వంటి వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేశామని సీఎం తెలిపారు.

రాజకీయాలపరంగా ఆదివాసీలకు అన్యాయం చోటుచేసుకుండా చూస్తున్నామని, సీతక్కను ఆదిలాబాద్ జిల్లాకు ఇన్‌ఛార్జిగా మంత్రిగా పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు.ఆదివాసీ విద్యార్థుల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిల్‌కు అవసరమైన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఆదివాసీ విద్యార్థులందరికీ ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ దరఖాస్తుల వివరాలను వెంటనే మంత్రి సీతక్కకు అందజేయాలని సీఎం ఆదివాసీ నాయకులకు సూచించారు.

విద్యార్థులకు గోండీ భాషలో ప్రాథమిక విద్యను బోధించడానికి అవసరమైన ప్రణాళికపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉట్నూరు, భద్రాచలంలోని ట్రైబల్ బీఈడీ కళాశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.ఆదివాసీ విద్యార్థులకు స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, వారికి వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. ఏజెన్సీలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్చుతున్నామని, వాటిలో ఆదివాసీ విద్యార్థులు చేరేలా ఆదివాసీ పెద్దలు, విద్యావంతులు ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

**ఆర్థికాభివృద్ధిపై దృష్టి పెడతాం...**

ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేల కోటా కింద ఇచ్చే ఇళ్లతో సంబంధం లేకుండా ఆదివాసులకు సీఎం కోటా కింద ప్రత్యేకంగా ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఈ ఇళ్లు ఇచ్చేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు.

నాన్ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలకు ఇళ్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఆదివాసీ రైతులకు ఉచితంగా సోలార్ మోటార్లు (వంద శాతం రాయితీ) అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిర జలప్రభ కింద ఉచితంగా బోర్లు వేసే అంశంపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం అధికారులకు సూచించారు.

ఉచితంగా సోలార్ పంపుసెట్లతో పాటు ఇళ్లకు సోలార్ ద్వారా విద్యుత్ అందించేందుకు ప్రయత్నిస్తామని సీఎం చెప్పారు. ఆదివాసీ గూడేల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇందుకోసం ఐటీడీఏల పరిధిలో వెంటనే స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**కేస్లాపూర్ జాతరకు నిధులు..**

కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివాసీలకు ఎంతో కీలకమైన రాయి సెంటర్లకు భవనాల నిర్మాణం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాయి సెంటర్ల నిర్మాణం, అందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఎన్ని భవనాలు అవసరమనే దానిపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ఆయా భవనాలు ఎలా ఉండాలనే దానిపై పంచాయతీరాజ్ శాఖ నుంచి నమూనాలు తయారు చేయించాలని మంత్రి సీతక్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టికెట్ ధరలు పెంపు - రేవంత్ పై ప్రివిలేజ్ మోషన్

**హైదరాబాద్ :** మూవీ టికెట్ ధరలు పెంచబోమంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రిపైనా శాసనసభ ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెడతామని మాజీ మంత్రి , బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు చెప్పారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపుదల విషయంలో సీఎం, మంత్రిని హరీశ్‌రావు తప్పుబట్టారు. అసెంబ్లీ సాక్షిగా చేసిన ప్రకటనను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కిందంటూ నిప్పులు చెరిగారు. పుష్ప-2 మూవీ విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగి ఒక మహిళ మృతి చెందారు, ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు అని విమర్శించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా ? అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోలకు అనుమతి ఇవ్వడం సభను అవమానించడమే.

అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతాం అని హరీశ్‌రావు తెలిపారు.మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు,

మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్?

దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి? అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## తెల్లవారుజామున 'షో'లా.. పునరాలోచించండి: హైకోర్టు

**హైదరాబాద్ :** అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారు జాము షోలకు అనుమతిని ఇవ్వడంపై పునరాలోచించాలని హోంశాఖ ప్రత్యేక కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. భారీ బడ్జెట్ తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి వసూలు చేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించింది. రామ్ చరణ్, డైరెక్టర్ శంకర్ కాంబినేషన్లో తెరకెక్కిన 'గేమ్ ఛేంజర్' సినిమా ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ చిత్రానికి టికెట్ ధరల పెంపు, ప్రత్యేక ప్రదర్శనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్ పై ఈరోజు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. బెనిఫిట్ షోలను రద్దు చేశామని చెప్పి ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో పెట్టుకుని బెనిఫిట్ షోలు, ప్రత్యేక షోలకు అనుమతులు ఇవ్వొద్దని సూచించింది. తదుపరి విచారణను ఈనెల 24కు వాయిదా వేసింది.

## వాళ్లకు మాత్రమే ఈసారి ఛాన్స్ : సుప్రీం కోర్టు

రాసే అవకాశం కల్పిస్తున్నట్టు నవంబర్ 5న ఐఐటీ కాన్పూర్ నిర్ణయించింది. ఆ తర్వాత 18 వ తేదీన జాయింట్ అడ్మిషన్ బోర్డు (జేఏబీ )యూటర్న్ తీసుకోవడంతో పలువురు అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల అర్హత ప్రమాణాల్లో చేసిన ఆకస్మిక మార్పులు పిటిషనర్లతో పాటు ఇలాంటి వేలాది మంది విద్యార్థులు ఐఐటీల్లో ప్రవేశించేందుకు విలువైన అవకాశాన్ని ప్రభావితం చేస్తాయని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నిర్ణయం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని తెలిపారు. ఐఐటీల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి 2013 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ పేరిట పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దానికి ఇంటర్ పాసైన సంవత్సరంతోపాటు ఆ తర్వాత ఏడాది, అంటే వరుసగా రెండుసార్లు మాత్రమే హాజరు కావొచ్చు. దాన్ని మూడుసార్లకు పెంచుతూ జేఈఈ అడ్వాన్స్‌డ్ నిర్వహణ బాధ్యత తీసుకున్న ఐఐటీ కాన్పూర్ గత ఏడాది నవంబరు 5వ తేదీన ప్రకటించింది. పట్టుమని 15 రోజులు కాకముందే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. దీంతో గతంలో మాదిరిగానే రెండుసార్లు మాత్రమే ఈ పరీక్ష రాసుకోవచ్చు. వచ్చే మే నెలలో జరిగే అడ్వాన్స్‌డ్ పరీక్షకు 2024 మార్చి, 2025 మార్చిలో జరిగే ఇంటర్ లేదా తత్సమానమైన పరీక్షల్లో పాసైన వారు మాత్రమే అర్హులు. అంతకంటే ముందు ఉత్తీర్ణులైన వారికి అవకాశం ఉండదు.

## ఆదివాసీల హామీలను విస్మరిస్తే ప్రజాక్షేత్రంలో పోరు ఉద్ధృతం:ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఆదివాసి గూడేలు ఆగమయ్యాయని, అనేక సమస్యల సుడిగుండంలో ఆదివాసీలు జీవిస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కేవలం హామీలు ఇవ్వడం, ప్రకటనలు చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆదివాసి హక్కులు, సమస్యలపై పోరాట ఫలితంగానే శుక్రవారం నాడు ఆదివాసి సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారని తెలిపారు. ఇది బిఆర్ఎస్ పార్టీ సాధించిన విజయమని స్పష్టం చేశారు. అయితే, తూతూ మంత్రంగా హామీలు ఇచ్చి చేతులు దులుపుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

ఇటీవల తాను బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏలు కోవా లక్ష్మి, అనిల్ జాదవ్‌తో కలిసి బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజకవర్గాల్లోని ఆదివాసి గూడేలను సందర్శించానని, ఆ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న అనేక కష్టాలను స్వయంగా చూశానని తెలిపారు. కెసిఆర్ హయాంలో ఎంతగానో అభివృద్ధి చెందిన ఆదివాసి గూడేలు%ొ% కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి దూరమయ్యాయని ఆరోపించారు. తాగునీటి సరఫరా వ్యవస్థ నిర్వీర్యమైందని, కానీ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆదివాసీలకు చేరువ చేసేలా కెసిఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**ఆదివాసిల విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి..**

ఆదివాసిల విద్యా, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించాలని ఎంఎల్‌సి కవిత ప్రభుత్వానికి సూచించారు. ప్రధానంగా అనేక సీజనల్ వ్యాధులతో ఆదివాసీలు సతమతమవుతున్నారని, కానీ వారికి సకాలంలో వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సీజనల్ వ్యాధుల కారణంగా అనేకమంది మరణించినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఆదివాసీ పిల్లలకు విద్యను అందించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాలు కుదేలయ్యాయని, దాంతో గురుకులాల్లో చదువుకోవాలంటే విద్యార్థులు భయపడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.

మరి ముఖ్యంగా గురుకులల్లో విషాహారం తిని విద్యార్థులు మృతి చెందుతున్న కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఐటిడిఏ వ్యవస్థను పటిష్టం చేసి ఆదివాసి బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. తక్షణమే ఆదివాసీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కుల కోసం, వారి సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎంఎల్‌సి కవిత హెచ్చరించారు.

## కార్చిచ్చు ప్రళయం.. పది ప్రాణాలు బలి

ఉత్తర్వులు జారీ చేశారు. 1,80,000 మంది ఖాళీ చేయాల్సి ఉంది. దట్టంగా పొగకమ్ముకు రావడంతో లాస్‌ఏంజెలెస్ యూనిఫైడ్ డిస్ట్రిక్టులో అన్ని స్కూళ్లు శుక్రవారం మూతపడ్డాయి.వెంచురా కౌంటీకి అతి సమీపానగల వెస్ట్‌హిల్స్ దగ్గర ఉన్న శాన్‌ఫెర్నాండో వ్యాలీలో మధ్యాహ్నం కెన్నెత్ ఫైర్ భారీ ఈదురు గాలులతో చాలావేగంతో కమ్ముకు వస్తోందని లాస్‌ఏంజెలెస్ మేయర్ కారెన్‌బాస్ హెచ్చరించారు. పసడేనా సమీపాన మంగళవారం రాత్రి ప్రారంభమైన ఈటన్‌ఫైర్ 5000 నిర్మాణాలను తుడిచిపెట్టింది. వీటిలో ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లు, వ్యాపార సంస్థలు, వాహనాలు ఉన్నాయి. పసిఫిక్ పాలిసేడ్స్ వరకు లాస్‌ఏంజెలెస్ ఏరియాలో మొత్తం 5300 నిర్మాణాలు దగ్ధమయ్యాయి. ఈటన్, పాలిసేడ్స్ ఫైర్స్ మధ్య 10,000 కు పైగా నిర్మాణాలు దగ్ధమయ్యాయి. పాలిసేడ్స్‌లో ఒక హైస్కూలులో అగ్నిబాధితులు ఆశ్రయం పొందుతున్నారు. వీరికి దూరంగా రెండు మైళ్ల వరకు కెన్నెత్ ఫైర్ వ్యాపించింది. మాలిబులో ఐదు చర్చిలు, ఏడు స్కూళ్లు, రెండు లైబ్రరీలు, బార్లు, రెస్టారెంట్లు, బ్యాంకులు, గ్రాసరీ షాపులు నాశనమయ్యాయి. ప్రభుత్వం ఇంతవరకు ఎంత నష్టం జరిగిందో వెల్లడించలేదు. ప్రైవేట్‌సంస్థ అక్యూవెదర్ వెల్లడించిన డేటా ప్రకారం 135 బిలియన్ నుంచి 150 బిలియన్ డాలర్ల వరకు నష్టం ఏర్పడినట్టు తెలుస్తోంది.

ఈటన్, పాలిసేడ్స్ జ్వాలలను కొంతవరకు తగ్గించగలిగామని అగ్నిమాపక సిబ్బంది గురువారం చెప్పారు. హాలీవుడ్ హిల్స్‌లో .జ్వాలలను కొంతవరకు తగ్గించగలగడంతో గురువారం అక్కడి ప్రజలు తమ నివాసాలను ఖాళీ చేయడానికి వీలుపడింది. బుధవారం వరకు హాలీవుడ్‌లో కార్చిచ్చు ప్రళయంగా వ్యాపించి మొత్తం ఫిలిం పరిశ్రమనే ధ్వంసం చేసింది. ఇంకా జ్వాలలు భయంకరంగా ఉంటున్నాయని,ఇవి తగ్గుతాయన్న ఆశాభావంతో ఉంటున్నామని లాస్ ఏంజెలెస్ కౌంటీ సూపర్‌వైజర్ కాత్రిన్ బార్జెర్ పేర్కొన్నారు. హెలికాప్టర్ల ద్వారా నీళ్లు చిమ్మి హాలీవుడ్‌హిల్స్, స్టుడియో సిటీ మంటలను వేగంగా ఆర్పగలిగారు. తాజాగా మాక్సర్ సంస్థ విడుదల చేసిన శాటిలైట్ చిత్రాలు పాలిసాడ్స్ ఫైర్, ఎటన్‌ఫైర్ బీభత్సాన్ని కళ్లకు కట్టాయి.ఈ రెండు ఫైర్లు మొత్తం 34 వేల ఎకరాలను బూడిద చేశాయి. ఈ ప్రమాదాన్ని అవకాశంగా తీసుకుని దోపిడీకి పాల్పడిన 20 మందిని అరెస్ట్ చేశారు. శాంటామోనికాలో బుధవారం రాత్రి నుంచి కర్ఫ్యూ విధించారు.

**ఇళ్లు కోల్పోయిన హాలీవుడ్ నటులు..** బిల్లీక్రిస్టల్, మాండీ మోర్, పారిస్ హిల్టన్, తదితర సెలెబ్రెటీలు, హాలీవుడ్ నటులు ఈ కార్చిచ్చులో తమ ఇళ్లను కోల్పోయారు. అగ్నిబాధితులకు సాయం చేసేందుకు ఒక మిలియన్ డాలర్లతో జేమీ లీ కర్టిస్ నిధిని ప్రారంభించారు.

**కాలిఫోర్నియా కార్చిచ్చు సీజన్..** కాలిఫోర్నియా కార్చిచ్చు సీజన్ వేగంగా ప్రారంభమైంది. ఆలస్యంగా ముగుస్తుంది. అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం చాలా స్వల్పం కావడంతో వాతావరణం అసాధారణంగా తయారైందని అధికారులు చెబుతున్నారు.పొడిగాలుల వల్ల దక్షిణ కాలిఫోర్నియాలో సరాసరి ఉష్ణోగ్రతల కన్నా ఎక్కువ స్థాయిలో వేడి పెరిగింది. గత మే నుంచి కనీసం 2.5 మిమీ అయినా వర్షం కురియలేదు.

## నిర్మాణ రంగానికి చేయూత ఇస్తాం

రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి ₹2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని గుర్తు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తుందని చెప్పారు. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు.. 34లక్షల మంది ఆధారపడి ఉన్న ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, ఉచిత ఇసుక విధానం తెచ్చామని అన్నారు. ఈ రంగం అభివృధికి నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలని పిలుపుఇచ్చారు. ఇదే సందర్భంగా రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటామని హామీ ఇచ్చారు..

**భూ అక్రమాలతో ఇబ్బందులు..** గత ప్రభుత్వం చేసిన భూకబ్జాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారని తెలిపారు.

**నాలుగు లక్షల కోట్ల పెట్టుబడులు..** స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నామని సీఎంచెప్పారు.. తాము వచ్చాక ₹4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## సావర్కర్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

**హైదరాబాద్ :** పరువునష్టం దావా కేసులో లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి పూణే ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. హిందూ సిద్ధాంతకర్త వి.డి.సావర్కర్ పై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకుగాను సావర్కర్ మనవడు రాహుల్ గాంధీ మీద పరువునష్టం దావా దాఖలు చేశారు. 2023 మార్చిలో లండన్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించినప్పుడు కొన్ని అనుచిత వ్యాఖ్యలను చేసినట్లు ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు సావర్కర్ రాసిన పుస్తకంపై కొన్ని వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులో తెలిపారు.దఅయితే ఎంపీ/ఎంఎల్ఏల కోర్టు లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు చేసింది. అది కూడా రూ. 25,000 షూరిటీ బాండ్ పూచీకత్తుపైన. దీనికి ముందు రాహుల్ గాంధీని వీడియో కాన్ఫరెన్స్ ద్వార కోర్టు విచారించింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోహన్ జోషి కోర్టుకు షూరిటీ బాండ్ సమర్పించారు. ఇదిలావుండగా రాహుల్ గాంధీకి ప్రాతినిధ్యం వహిస్తున్న అడ్వొకేట్ మిలింద్ పవార్ మాట్లాడుతూ కోర్టుకు రావలసిన విషయం నుంచి కూడా రాహుల్ గాంధీకి మినహాయింపును కోర్టు ఇచ్చినట్లు పేర్కొన్నారు. తదుపరి విచారణ ఫిబ్రవరి 18న ఉండగలదని తెలిపారు.

## కేటీఆర్ ఏమైనా ఫ్రీడం ఫైటరా.. బండి సంజయ్

- ఆ రెండు పార్టీలు.. పొలిటికల్ డ్రామాలు
- కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు మళ్లించిన కేటీఆర్
- చర్యలు తీసుకునే ధైర్యం లేని సీఎం
- అడ్డగోలుగా తిడుతున్నా.. చలనం లేని రేవంత్
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- భూసేకరణ సమస్యతోనే రైల్వే లైన్ పనుల్లో జాప్యం.. బండి
- కొరవడిన రాష్ట్ర ప్రభుత్వ సహకారం
- 2027 నాటికి కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పూర్తి
- మార్చి నాటికి ఆధునాతనంగా కరీంనగర్ రైల్వే స్టేషన్
- రూ.60 కోట్లతో కొత్తపల్లి స్టేషన్ ఆధునికీకరణ పనులు
- మూడు నెలల్లో ఉప్పల్ ఆర్వోబీ

**హైదరాబాద్:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేబినెట్ ఆమోదం లేకుండానే కోట్ల నిధులు దారి మళ్లించిన మాజీ మంత్రి కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా? ఈ ఫార్ములా రేస్ స్కాంలో కేటీఆర్ వ్యవహరిస్తున్న తీరుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. కేబినెట్ అనుమతి లేకుండా సర్కార్ సొమ్మును అప్పనంగా ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా నిధులు ఎలా విడుదల చేశారని, తప్పు చేసి కప్పి పుచ్చుకోవడానికి రూ.700 కోట్ల లాభం వచ్చినట్లు డ్రామాలాడుతున్నారన్నారు. రూ.700 కోట్ల లాభం ఎట్లా వచ్చిందో లెక్క చెప్పాలని, లాభం వచ్చిన సొమ్ము యాడ ఉందో ప్రజల ముందుంచాలని అన్నారు.

**అడ్డగోలుగా తిడుతున్నా.. చలనం లేని రేవంత్..** ఒక సీఎంను లొట్టపీసు సీఎం, చిట్టినాయుడు, సన్నాసి అంటూ తిడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అంతు చిక్కడం లేదని సంజయ్ అన్నారు. కేటీఆర్ తిడుతున్నా సీఎంలో చలనం లేదని, అరెస్ట్ చేయకుండా విచారణ పేరుతో జాప్యం చేయడాన్ని చూస్తుంటే అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కేసీఆర్‌తో రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నట్లు అనుమానం వస్తుందన్నారు.

**ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్న కేసీఆర్...** బీఆర్ఎస్ సర్కార్ చేసిన స్కామ్‌లు తెరపైకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టి వస్తున్నారని బండి ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని, ఈ రెండు పార్టీల రాజకీయ డ్రామాలను ఎండగడతామన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల అవినీతిని, కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో బీజేపీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. తెలంగాణలో చేపట్టిన రైల్వే లైన్ పనుల్లో జాప్యం కావడానికి భూసేకరణ సమస్యే కారణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ రైల్వే స్టేషన్ తో పాటు కొత్తపల్లి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశించిన స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నా భూసేకరణ సమస్య పరిష్కారం కాకపోవడంతో చాలా చోట్ల రైల్వే లైన్, ఆర్వోబీల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**2027 నాటికి కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పనుల పూర్తి..** కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే నిర్మాణ పనులను 2027నాటికి పూర్తవుతాయని బండి సంజయ్ అన్నారు. వచ్చే మార్చి నాటికి కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు పూర్తవుతాయని, రూ.60కోట్లతో చేపట్టిన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. జమ్మికుంట-ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణం కూడా అనేక కారణాలవల్ల జాప్యం జరిగిందని చెప్పారు. రానున్న మూడు నెలల్లో ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారన్నారు.%అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణలో 40 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, ఆ జాబితాలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఎంపికైందని మంత్రి సంజయ్ అన్నారు. సేతు బంధన్ స్కీం కింద రూ.154 కోట్లతో చేపట్టిన కరీంనగర్ ఆర్వోబీ పనులను పరిశీలించాలని, పూర్తిగా కేంద్ర నిధులతోనే ఆర్వోబీని నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం సహకరించకపోవడం వల్ల నిర్మాణం ఆలస్యమైందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి మెదక్ జిల్లాల ప్రజల చిరకాల స్వప్నమైన కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లేన్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించామన్నారు.

## ట్రంప్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురు

**అమెరికా :** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లోని హష్ మనీ కేసులో తనకు శిక్ష విధించడంలో జాప్యానికి చేసిన ప్రయత్నాన్ని ఏకాభిప్రాయం లేని సుప్రీం కోర్టు గురువారం తిరస్కరించింది. 54తో కోర్టు వెలువరించిన ఉత్తర్వు వల్ల ట్రంప్‌కు జడ్జి జువాన్ ఎం మెర్చన్ శిక్ష విధించేందుకు మార్గం సుగమం అయింది. పోర్న్ నటి స్టార్మీ డేనియల్స్‌కు లక్షా 30 వేల డాలర్ల హష్ మనీ చెల్లింపును గోప్యంగా ఉంచేందుకు చేసిన యత్నంగా ప్రాసిక్యూటర్లు పేర్కొన్న కేసులో దోషిగా ట్రంప్‌ను నిర్ధారించడమైంది. డేనియల్స్‌తో తనకు సంబంధంలేదని, తాను ఏ తప్పూ చేయలేదని ట్రంప్ వాదించారు. ట్రంప్ అత్యవసర పిటిషన్‌ను తిరస్కరించడంలో కోర్టులోని ముగ్గురు సరళస్వభావ న్యాయమూర్తులతో ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్, న్యాయమూర్తి అమీ కోనీ బారెట్ కలిశారు. ట్రంప్‌కు జైలు శిక్ష, జరిమానా లేదా ప్రొబేషన్ విధించబోనని మెర్చన్ సూచించినందును ఆయనకు విధించే శిక్ష కఠినంగా ఉండబోదని వారు పేర్కొన్నారు. ఈ లోగా తీర్పునకు వ్యతిరేకంగా ట్రంప్ వాదనలను మామూలు అప్పీళ్ల ప్రక్రియలో భాగంగా విచారించవచ్చునని మెజారిటీ న్యాయమూర్తులు భావించారు. న్యాయమూర్తులు క్లారెన్స్ థామస్, సామ్యూల్ అలిటో, నీల్ గోర్సుచ్, బ్రెట్ కవనాఫ్ శిక్ష విధింపును ఆలస్యం చేసి ఉండేవారని తీర్పు పేర్కొన్నది.

ఎడిటోరియల్

# మానవ తప్పిదమే విషాదానికి కారణం



మానవ తప్పిదం కారణంగానే తిరుపతి నగరంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని స్పష్ట మవుతున్నది. తిరుమలకు వైకుంఠ ఏకాదశి నాడు భక్తులు పోటెత్తడం ఆనవాయితీగా వస్తున్నది. క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో టిటిడి ఉద్యోగులకు అపారమైన అనుభవం వున్నది. అయితే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తింది? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా చర్చ జరుగుతున్నది.జరిగిన ఘటనలో వ్యక్తులకు, సంస్థలకు దురుద్దేశాలు ఆపాదించలేం. ఏ ఒక్కరూ ఇలాంటివి జరగాలనుకోరు. కాకపోతే ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవటం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం తదితర కారణాలతో తిరుపతిలో ఆరుగురు భక్తులు చనిపోయారు. 40 మంది క్షతగాత్రులయ్యారు.వైకుంఠ ఏకాదశి నాడు లక్షల సంఖ్యలో జనం తిరుమలకు వస్తారన్న అంచనాలు ఉన్నప్పటికీ దానికై చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టత లోపించడం వైఫల్యంగా కనిపిస్తున్నది. తిరుపతిలో ఏర్పాటు చేసే టికెట్ కేంద్రాలు స్థానికులకు మాత్రమేనని గతంలో ప్రకటించేవారు. ఎవరైనా ఇతర ప్రాంతాల భక్తులు కౌంటర్ల దగ్గరకు వచ్చినా టికెట్లు ఇచ్చేవారు. ఈ దఫా లోపం ఏమంటే%% టికెట్ లేని వారిని తిరుమల కొండకు అనుమతించబోమని యాజమాన్యం ప్రకటిం చింది. దీనివల్ల ముఖ్యంగా తమిళనాడు ప్రాంతం నుంచి చాలా పెద్ద సంఖ్యలో ఎలాగైనా వైకుంఠ ద్వారాలలో ప్రవేశం పొందాలనే ఆతృతతో భక్తులు తిరుపతి చేరుకున్నారు. బుధవారం ఉదయానికి దూర ప్రాంతాల నుంచి రాత్రంతా ప్రయాణం చేసి అలసిపోయిన భక్తులు టికెట్ కౌంటర్లకు చేరుకున్నారు. గురువారం ఉదయం ఐదు గంటల నుంచి టికెట్లు ఇస్తారని ముందస్తుగా అధికారులు ప్రకటన చేసినా బుధవారం ఉదయం 10 గంటలకే కౌంటర్ల దగ్గరకు భక్తులు చేరుకోవడం మొదలైంది. ప్రతి గంటకు భక్తుల సంఖ్య పెరగడం ఉదయం నుంచి కనబడుతూనే ఉంది. పెరుగుతున్న సంఖ్యను దృష్టిలో పెట్టుకొని పోలీసు యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ఘటన జరిగేది కాదు.టిటిడి ఉన్నతాధికారులు, బోర్డు చైర్మన్ పలుమార్లు ప్రకటనలు చేశారు. భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని ఏర్పాట్లు చేపట్టామని, 3,000 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో ప్రశాంతమైన వాతావరణంలో దర్శన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. ఇన్ని వేల మంది పోలీసులను కేటాయించామని చెబుతున్నా కౌంటర్లు దగ్గర భక్తులను నియంత్రించడానికి, క్రమబద్ధీకరించడానికి పోలీసులు పరిమిత సంఖ్యలో ఉండటం ఈ దుస్థితికి కారణంగా ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. టిటిడి టికెట్ కౌంటర్లను తిరుపతిలోని మూడు కేంద్రాల్లో నిర్వహిస్తున్నది. వేల సంఖ్యలో జనం రావడం టికెట్లు పొందడం అనేది ప్రతి రోజూ జరిగేది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మూడు కౌంటర్లకు అదనంగా మరో ఐదు కౌంటర్లను టిటిడి ఏర్పాటు చేసింది. తిరుమల కొండపై స్థానికులకు బాలాజీ నగర్‌లో కౌంటర్ ఏర్పాటు చేశారు. మొత్తం తొమ్మిది కేంద్రాల్లో 90 కౌంటర్లను టిటిడి ఏర్పాటు చేసింది.వాస్తవంగా ఒక్కో కౌంటర్ దగ్గర పది వేల మంది జనం వచ్చినా లైన్ కదులుతూ ఉంటే మేనేజ్ చేయడం పెద్ద సమస్య ఏమీ కాదు. ఇది టిటిడి ఉద్యోగులకు తెలిసిన విద్యే. వచ్చిన జనాన్ని నియంత్రించకపోగా కౌంటర్లకు తాళాలు వేసి లైన్లోకి జనాన్ని పంపకపోవడం దారుణం.జన సమ్మర్థంగా ఉన్నటువంటి ప్రాంతాల్లో, నివాస ప్రాంతాల్లో సన్నని ఇరుకు దారులలో వీటిని ఏర్పాటు చేయడం, మలమూత్ర విసర్జనకు కూడా అవకాశం లేకుండా ఉండటం, ఆఖరుకు ఆహారం, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఎక్కడి నుంచో దూర ప్రాంతాల నుంచి వచ్చి గంటల తరబడి వేచి ఉండటం అడుగడుగునా కనిపించింది.బైరాగి పట్టెడ లోనైతే గడ్డి తొక్కేస్తారన్న కారణంతో పార్కులో నీళ్లు పట్టేయడంతో ఎక్కడ కూర్చోవాలో తెలియక బురద నీళ్లలోనే వేల మంది నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. గంట గంటకు జనం విపరీతంగా పెరుగుతున్నా పోలీసుల సంఖ్యను పెంచాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్న ఆలోచన టిటిడి కి, ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీసులకు రాకపోవడం అన్యాయం. తిరుపతిలో ఏర్పాటు చేసిన దాదాపు అన్ని కేంద్రాల్లో ఈ తొక్కిసలాటలు, ఘర్షణలు జరిగాయి.ఒండు కేంద్రాల్లో భక్తులు మరణించారు. బైరాగి పట్టెడ కేంద్రంలో తొక్కిసలాట తర్వాత అంబులెన్స్ కోసం అర గంటకు పైగా నిరీక్షించాల్సి వచ్చిందంటే నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. దాదాపు అన్ని కేంద్రాల్లో గాయాలపాలైన వాళ్ళు, ఊపిరాడక ఇబ్బందులు పడిన వాళ్ళు, టికెట్లు వద్దని వెనక్కు వెళ్లిపోయిన వారు వందల సంఖ్యలో కనిపించారు. క్యూలైన్ల నిర్వహణలో అడుగడుగునా ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించింది.గతంలో క్యూలైన్ల ఏర్పాటును తిరుమల జెఇఓ ఆధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు, టిటిడి ఉద్యోగులు సమన్వయంతో నిర్వహించేవారు. ఈ దఫా ప్రతిరోజూ సమీక్షలు చేయడం, గొప్పగా నిర్వహిస్తున్నామని ప్రకటనలు చేయడం వల్ల విపరీతమైన ప్రచారం లభించింది. పూర్వం వైకుంఠ ఏకాదశికి వచ్చేవాళ్ళకి టిక్కెట్ లేకపోయినా సర్వదర్శనానికి అనుమతించేవారు. ఈ దఫా టిక్కెట్ లేకపోతే తిరుమలకు రావడానికి వీల్లేదని ప్రకటన చేయడంతో ప్రతి ఒక్కరూ 'ఏదో రకంగా టిక్కెట్టు సంపాదించాలి. వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాల'న్న ఆత్రుత ఈ తొక్కిసలాటకి కారణమైనట్టుగా కనిపిస్తున్నది.దర్శనం జరిగే పది రోజులూ టికెట్లు ఇచ్చే పద్ధతి గతంలో ఉండేది. ఇప్పుడు మూడు రోజులకు కుదించడం కూడా ఒత్తిడి పెరగడానికి కారణంగా భక్తులు అంటున్నారు. దర్శనాల విషయంలో టిటిడి కి నిర్దిష్టమైన విధానాలు ఉన్నాయి. వాటి ప్రకారమే నడుస్తుంటుంది. టిటిడి ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం కంటే శ్రీవారి సేవకులను, పోలీసుల్ని నమ్ముకోవటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని కొందరు ఉద్యోగులు వ్యాఖ్యానించారు.స్థానికేతరులు తిరుపతి నగరంలో ఎక్కడ చూసినా కనబడ్డారు. జనం పెరిగిపోవడంతో స్కూలు నుంచి ఇళ్లకు వచ్చే పిల్లల బస్సులు సైతం ఆలస్యంగా నడిచాయి. ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు. తిరుపతి నగర ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇలాంటి కేంద్రాలు నివాస ప్రాంతాల్లోనూ జనసమ్మర్థం ఉండే ప్రాంతాల్లోనూ ఇరుకు వీధుల్లోనూ కాకుండా తారకరామా స్టేడియంలోనూ, నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లలోనూ ఏర్పాటు చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడం, ప్రత్యామ్నాయాలను ఆలోచించక పోవడం వంటి విషయంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది.తిరుపతి ఘటన ఎవరికి ఎంత నష్టం? ఎంత లాభం? అనే లెక్కలు వేసుకుంటూ అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు పరస్పర విమర్శలు చేసుకోవడం దురదృష్టకరం. జరిగిన ఘటనలో బాధితులను ఆదుకోవడం, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన విధంగా వ్యవహరించాలన్న ఆతృత కంటే ఈ ఘటన నుంచి లాభం ఎంత పొందాలి? ఎదుటి వాళ్లకు నష్టం ఎంత చేయాలి? అన్న దాని మీద ఆత్రుత కనిపిస్తున్నది.(రానున్న పది రోజులలోను ఇదే రకంగా జనం వచ్చే పరిస్థితులు ఉన్నందున, మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విఐపి దర్శనాలు రద్దు చేశామని ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో తిరుమల కొండ మొత్తం వారితోనే నిండిపోయింది. విఐపి సంస్కృతి విపరీతంగా పెరిగిపోవడం, ప్రతిదానికీ లెక్కలు కట్టి డబ్బులు వసూలు చేయడం, దర్శనానికి సిఫార్సుల లేఖలు పెరిగిపోవడం పట్ల సామాన్య భక్తుల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం అవుతున్నది. దైవ సన్నిధిలో సామాన్యుడికి సమానత్వం లేకపోతే ఎలా అనే ప్రశ్న అడుగడుగున సంధిస్తున్నారు. ఏ పాపం తెలియని అమాయకులైన భక్తులు వందలు, వేల మైళ్ళ దూరం నుంచి స్వామివారిని దర్శించుకోవాలన్న కాంక్షతో వచ్చి ప్రాణాలు కోల్పోయారు. మృతుల నష్టపరిహారం విషయంలో ప్రభుత్వ ప్రకటన సమంజసంగా లేదు. చనిపోయిన వారి కుటుంబాలకు, క్షతగాత్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఆధ్యాత్మిక సంస్థ టిటిడి పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యుల పట్ల కఠినంగా వ్యవహరించాలి. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా వ్యవహరించాలి.

# బాధ్యతలకు ముందే వివాదాల్లో ట్రంప్



ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం త్వరలోనే ఈ భూగోళంపై అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారనుంది. అందువల్ల వ్యక్తిగత, సమిష్టి స్వేచ్ఛల పరిరక్షణకు, పెంపునకు సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలను నిర్దేశించాల్సిన ప్రత్యేక బాధ్యతను ఈ 75 ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తీసుకు వచ్చాయి. భారత త్రివర్ణ పతాకం సమున్నతంగా రెపరెపలాడుతుండగా ప్రతి ఒక్క భారతీయుడు గర్వంగా అభివాదం చేస్తుంటే, ఆ పతాకంలోని మువ్వన్నెలు సమ్మిళితమైన సంస్కృతిని మనకు గుర్తు చేయాలి. ఈ సంస్కృతే ప్రపంచంలోని విశిష్టమైన, అతి గొప్ప ప్రజాస్వామ్యాన్ని మనకు అందించింది. ఈ చారిత్రక సందర్భంగా, నిరంకుశపూరితమైన అహంకారం మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించేందుకు అనుమతించబోమని లేదా విద్వేషాలను రెచ్చగొట్టి భారతీయుల సమైక్యతను దెబ్బ తీసేందుకు అనుమతించ బోమని మనం తీర్మానించుకోవాలి. జాతీయ పతాకానికి మనం ఘనంగా సమర్పించగలిగిన వందనం ఇదే.ఉక్కిరిబిక్కిరి చేసిన వలస పాలన నుండి బయటపడి విస్తృతమైన బ్రిటీష్ పాలిత భూభాగాలు, సంస్థానాల నుండి ఒక దేశంగా భారత్ ఆవిర్భవించింది. ఈ ఐక్యత ఏదో రాత్రికి రాత్రే హఠాత్తుగా సాకారమై పోలేదు. మహాత్మా గాంధీ రగిల్చిన స్ఫూర్తితో, విదేశీ పాలనను అంతమొందించాలని భావించే భారతీయులందరినీ సమైక్య పరిచిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేతృత్వంలో ఇది సాకారమైంది. బహుళ భాషలు, మతాలు, కులాలు, సామాజిక హోదాలతో నిమిత్తం లేకుండా, స్త్రీ పురుష భేదం లేకుండా భారతీయులందరినీ ఈ ఉద్యమం ఏకం చేసింది. ఆ సమైక్యత భారత దేశానికి చాలా అమూల్యమైనది. భారతీయ గుర్తింపును చిన్నాభిన్నం చేసే మతోన్మాద విచ్ఛిన్నకర, భాషాపరమైన దురభిమానంతో కూడిన, నిర్లక్ష్య పూరితమైన కులతత్వ, లింగ వివక్షతతో కూడిన ప్రచారాల ద్వారా ఈ సమైక్యతను చెదిరిపోనివ్వరాదు. భారతీయులపైకి భారతీయులనే పురిగొల్పడం ద్వారా అటువంటి ఎత్తుగడలు తాత్కాలికమైన రాజకీయ ప్రయోజనాలను కలిగించవచ్చు. కానీ, మహత్తర దేశంగా ప్రగతి వైపు సాగే భారతదేశపు పంథాను బీటలు వారుస్తాయి. లేదా అడ్డంకులను సృష్టిస్తాయి.వలస పాలన మన సంపదలను దోచేసింది. స్వాతంత్ర్యం లభించిన తర్వాత పేద వర్ధమాన దేశంగా మనం జీవితాన్ని ఆరంభించాం. ఆ స్థాయి నుండి నేడు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు కీలకమైన, ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఆవిర్భవించే స్థాయికి ఎదిగాం. 1991లో ప్రారంభించిన ఆర్థిక ఉదారవాద విధానాలు మన ఆర్థికాభివృద్ధిపై నిర్ణయాత్మకమైన ప్రభావాన్ని చూపాయి. అదే సమయంలో, దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక అసమాతల అంతరాన్ని తగ్గించడమనేది ప్రభుత్వ విధాన ప్రధాన సూత్రంగా మారింది. అందరినీ కలుపుకుని పోయేలా సమ్మిళిత ఆర్థిక వృద్ధి పంథాను మనం కొనసాగిస్తున్నందున, ఆదాయ అంతరాలను మరింత విస్తరిస్తూ, సంక్షేమ ప్రయోజనాలను కేవలం ఎంపిక చేసిన కొద్దిమంది వ్యాపారవేత్తలు మాత్రమే అనుభవించడానికి మనం అనుమతించరాదు.

పాధి కల్పించలేని అభివృద్ధి ఏ ఆర్థిక వ్యవస్థకూ సురక్షితమైనది కాదు. నిరుద్యోగం మన మానవ వనరులను గరిష్ఠంగా ఉపయోగించడానికి అనుమతించకపోవడమే కాకుండా సామాజిక అసమ్మతి, విభజన రాజకీయాలు పాదుకొనడానికి కూడా వెసులుబాటు కల్పిస్తుంది. రాబోయే పాతికేళ్ళ స్వతంత్ర భారతం వైపుగా మనం పయనిస్తున్నందున, విద్య, నైపుణ్యాలు, అనువైన ఉపాధి, యువ పారిశ్రామికవేత్తలకు, ఆవిష్కర్తలకు తోడ్పాటునందించడం ద్వారా యువతరాన్ని గరిష్ఠంగా ఉపయోగించుకోవడం మన లక్ష్యంగా వుండాలి. ఇందుకు విద్య, ఉపాధి కోసం దేశవ్యాప్తంగా సులభంగా రాకపోకలు అవసరం. మతోన్మాద, భాషాపరమైన అడ్డంకులు అటువంటి రాకపోకలను ఆటంకంగా తయారవుతాయి. అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. ఈ ప్రమాదాన్ని భారతీయ పారిశ్రామికవేత్తలు కచ్చితంగా గుర్తించాలి. జాతీయ ఐక్యత కోసం తమ గళమెత్తాలి. విచ్ఛిన్నకర, విభజన రాజకీయాలు ఆర్థిక వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నపుడు మౌన ప్రేక్షకుల్లా చూస్తూ ఊరుకోరాదు.స్వాతంత్ర్యం తొలినాళ్ళ నుండి సైన్స్‌లో నైపుణ్యాలను పురోగతికి బాటగా భారత్ అనుసరించింది. జాతీయ శాస్త్రీయ విధానం ముందుచూపుతో సాగుతోంది. శాస్త్రీయ విజ్ఞాన నైపుణ్యాల అభ్యాసానికి, పరిశోధనకు గొప్ప సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. భారతదేశంలోని వివిధ సాంకేతిక సంస్థలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అవార్డులు గెలుచుకున్నాయి. ఈ సంస్థల్లో చదివిన అనేకమంది విద్యార్థులు అంతర్జాతీయ పేరు ప్రతిష్టలు సాధించారు. మన రోదసి, సముద్రాల అధ్యయన శాస్త్రం, అణు కార్యక్రమాలు ఇవన్నీ కూడా మనల్ని ఎంపిక చేసిన దేశాల జాబితాలో నిలిపాయి. ఈ దేశాల శాస్త్రీయ పరాక్రమాలు, సాంకేతిక నైపుణ్యాలను యావత్ ప్రపంచం గుర్తించి, గౌరవించింది. విద్యాపరమైన సమగ్రతను పణంగా పెట్టి సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసే నాయకత్వం వల్ల మన శాస్త్రీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అణగదొక్కబడితే అది చాలా దురదృష్టకరం. ప్రాచీన కాలం నుండి భారత్ గర్వించదగిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, సాంప్రదాయాలను కలిగి వుంది. కానీ, మన శాస్త్రీయ సమాజానికి అప్రతిష్ఠను తీసుకువచ్చే కుహనా సైన్స్‌కు ఒక ముసుగుగా లేదా సాకుగా మారరాదు.ప్రపంచ దేశాల సమూహంలో, సూత్రబద్ధమైన వైఖరులు అనుసరించినందుకు, వలస పాలనను వ్యతిరేకించినందుకు, రెండు అధికార గ్రూపులు ప్రపంచ ఆధిపత్యాన్ని కోరుకుంటున్న వేళ మానవ హక్కులను సమర్థిస్తూ, శాంతి ప్రయోజనాలను పెంపొందిస్తూ అలీనోద్యమానికి నాయకత్వం వహించినందుకు భారతదేశం అపరిమితమైన గౌరవాన్ని పొందింది. మన పొరుగు దేశాలతో మన సంబంధాలు చాలా వరకు సామరస్యంగా వుంటాయి. కొన్ని దేశాలతో ఘర్షణలు వున్నప్పటికీ, శాంతియుత సహజీవనానికి వెసులుబాటు కల్పించేలా అవగాహనా వారధులను నిర్మించడానికి మనం ప్రయత్నించాం. ప్రపంచ దేశాల్లో సరికొత్తగా తలెత్తే ఘర్షణలు, కొత్తగా రూపొందే పొత్తులు వున్నప్పటికీ ఈ వైఖరులనే మనం కొనసాగించాల్సిన అవసరం వుంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో మరీ ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లో విశ్వసనీయ, గౌరవనీయ, మిత్ర దేశంగా మనం పరిగణించడం చాలా కీలకం. వ్యక్తిగత వైఖరులపై ఆధారపడి మన విదేశాంగ విధానం నడవడానికి మనం అవకాశమివ్వరాదు. సమర్థులైన దౌత్యవేత్తల మద్దతుతో, తెలివైన నాయకత్వం ద్వారా స్పష్టమైన చొరవలను అనుసరించాల్సి వుంది. యువత ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలను పెంపొం దించడంపై భారత్ తప్పనిసరిగా దృష్టి కేంద్రీకరించాలి. పోషకాహార లోపంతో సరైన ఎదుగుదల లేకపోవడం, రక్తహీనత వంటి సమస్యలు పునరుత్పాదక వయస్సులో వున్న మన పిల్లలు, మహిళల్లో ఎక్కువ శాతాన్ని ప్రభావితం చేస్తున్నాయని ఇటీవల చేపట్టిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్–5) మనకు గుర్తుచేస్తోంది. ఇతర రంగాల్లో ముఖ్యంగా నీరు, పారిశుధ్య రంగాల్లో పోషకాహారానికి ప్రాధాన్యమిచ్చే విధానాలను మనం ముందుకు తీసుకెళ్ళినప్పటికీ నిర్దిష్టంగా పోషకాహార కార్యక్రమాలు చేపట్టేందుకు మనం హామీ కల్పించాల్సిన అవసరం వుంది.మన ఆరోగ్య వ్యవస్థలో వున్న అనేక రకాల బలహీనతలను కోవిడ్ వెల్లడించింది. వ్యాధి పట్ల అప్రమత్తత, నిఘా దగ్గర నుండి ఆరోగ్య సంరక్షణ నిబంధనల వరకు ఆరోగ్య సేవల సామర్థ్యాలను మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం వుంది. వివిధ రాష్ట్రాల ఆరోగ్య వ్యవస్థల పని తీరు, సామర్థ్యాల్లో అనేక తేడాలు వున్నాయి. ఆరోగ్య రంగంలో రాష్ట్రాలు మరింతగా పెట్టుబడులు పెట్టడం తప్పనిసరి. ఆరోగ్య ప్రామాణికాల్లో వెనుకబడిన రాష్ట్రాలకు మరింత తోడ్పాటు అందించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కూడా పెట్టుబడులు పెట్టడం ముఖ్యం. అందరికీ అవసరమైన ఆరోగ్య సేవలను అందిస్తూ, తగిన ఆర్థిక రక్షణ కల్పించడం సార్వజనీన ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా వుండాలి. దేశవ్యాప్తంగా దీన్ని ఏకరీతిన మనం సాధించాల్సి వుంది.%కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆనందాన్ని, అలాగే దేశ విభజన వల్ల ఎదురైన బాధాకరమైన విషాదాలను రెండింటినీ పద్నాలుగేళ్ళ బాలుడిగా నేను అనుభవించాను. ఇలాంటి అసమ్మతి, విద్వేషం మరోసారి అనుభవంలోకి రాకుండా ఒక దేశంగా భారత్ బలంగా ఎదగాలని నేను ఆశించాను. ఈనాడు, భారత్ ఏదైతే సాధించిందో అందుకు గర్వంగా వుంది. ఈ మహత్తర దేశ భవితవ్యం గురించి కూడా చాలా ఆశాభావంతో వున్నాను. అయితే, సామాజిక సామరస్యతను కలుషితం చేసేలా, ప్రజలను విభజించేలా వేర్పాటువాద నినాదాలు, మతోన్మాద స్పర్థలు తలెత్తడం గురించి కూడా నేను ఆందోళన చెందుతున్నాను. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛలను పరిరక్షించాల్సిన సంస్థలను బలహీనపరచడం, సుపరిపాలన నిబంధనలను బలపరిచే సంస్థలను తుంగలో తొక్కడం, ధనబలం, కో ఆప్టెడ్ ప్రభుత్వ సంస్థల దాడి నుండి ఎన్నికల రాజకీయాలను సంరక్షించాల్సిన సంస్థలనూ బలహీనపరుస్తున్నారు.

# ఎంఎస్‌పి సాధనకు మరోమార్గం

పంటలకు చట్టబద్ధంగా కనీస మద్దతు ధరల సాధనకోసం రైతు సంఘాలు ఢిల్లీ హర్యానా సరిహద్దుల్లో రోజులు, సంవత్సరాలుగా రోడ్డెక్కి ఆందోళనలు సాగిస్తున్నా ప్రభుత్వ వర్గాలనుంచి స్పందన లేదు సరికదా పోలీస్ బలగాలతో రైతుల ఉద్యమాన్ని అణగదొక్కు తున్నారు. రానురాను ఈ సమస్య జటిలమవుతోంది. నిరవధిక నిరా హార దీక్ష కొనసాగిస్తున్న రైతు నాయకుడు జగ్‌జిత్ సింగ్‌దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండడంతో చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని వైద్య చికిత్స అందించాలని అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించవలసి వచ్చింది. దల్లేవాల్ చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం (జనవరి 7) నాటికి 43 రోజులు కావస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎంఎస్‌పి కోసం కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కోసం నిరీక్షించకుండా రాష్ట్రాల వారీగా సాధించుకోవచ్చని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు .ప్రత్యామ్నాయంగా రైతులకు ప్రయోజనం కలిగించే చర్యలు చేపట్టవ చ్చని ది డబ్లింగ్ ఫార్మర్స్ ఇంకమ్ (డిఎఫ్ఐ) కమిటీ సూచిస్తోంది. పంటల ఉత్పత్తి వ్యయం, ఇతర ఖర్చుల ఆధారంగా వ్యవసాయ మార్కెట్ యార్డు ( మండీ)ల్లోనే కనీస ధరకు పంటల వేలం రేటు నిర్ణయించవచ్చని సూచిస్తోంది. దీని వల్ల రైతులకు డిమాండ్, సరఫరా ఆధారంగా లాభం నిర్ణయమవుతుందని సూచించింది. రైతులు రెక్కలు ముక్కలు చేసుకుని పండించే పంటలను ప్రలోభాల తో అతి తక్కువ ధరకు కాజేసే దళారీల నిలువు దోపిడీ విధానాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ కమిటీ (ఎపిఎంసి) యార్డులను నిర్వహిస్తున్నాయి. ఈ యార్డులకు రైతులు తమ పంటలను తీసుకువచ్చి వేలం ద్వారా లాభదాయకమైన ధరలకు పంటలను అమ్ముకోవచ్చు. అయితే ఈ అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ కమిటీ (ఎపిఎంసి) యార్డుల్లో వ్యవసాయ ఉత్పత్తులపై వేలంలో పాల్గొనే పాటదారులు అంతా కుమ్మక్కు (రింగ్) కాకుండా జాగ్రత్తపడాలి. అలాగే పంటల ఉత్పత్తి వ్యయ ఆధారిత ధర కన్నా తక్కువ ధరకు వేలం పాడటానికి అవకాశం ఇవ్వకూడదు. అలా జరగాలంటే పంటకు గిట్టుబాటు ధరను కనీస రిజర్వు ధర (ఎంఆర్‌పి)గా చట్టపరంగా పరిగణించాలి. ఈ విధమైన నిబంధన రాష్ట్ర ఎపిఎంసి చట్టాల్లో పొందుపరిచేలా సవరణలు చేయాలని డిఎఫ్ఐ కమిటీ మాజీ ఛైర్మన్ అశోక్ కె దల్వాల్ సూచించారు. ఇలా చేస్తే కమిషన్ ఏజెంట్లుగా వ్యవహరించే దళారుల ప్రలోభాలకు ఏ రైతు లొంగకుండా నిరోధించడానికి వీలవుతుంది. ఈ కమిషన్ ఏజెంట్లు రైతుల సమ్మతి లేకుండానే తమకు నచ్చిన ధరనే కనీస రిజర్వేషన్ ధరగా ప్రతిపాదిస్తుంటారు. పండించే అన్నదాతకు ధర నిర్ణయించుకునే హక్కులేకుండా ప్రలోభ పరుస్తుంటారు. సాధారణంగా ఈ మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యంగా సాగుతుంది. అలాంటి దోపిడీ విధానాలు సాగకుండా వేలం పాటలను నిబంధనల ప్రకారం నిర్వహించగలగాలి. అయితే ఓపెన్




మార్కెట్‌లో చట్టబద్ధమైన కనీస మద్దతు ధర అన్నది ఎక్కడా లభించదని, మొత్తం వ్యవసాయం అంతా ప్రభుత్వ నియంత్రణలోనే ఉండడమే దీనికి కారణమని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ (ఎన్ఎఎఎస్) ఉపాధ్యక్షుడు పికె జోషి వ్యాఖ్యానించారు. మొత్తం పంటలను సేకరించి, నిల్వచేసి, లాభదాయకమైన మద్దతు ధరకు అమ్మడం అన్నది ప్రభుత్వ నిర్వహణలో సాధ్యం కాదు. పక్కాగా మార్కెటింగ్ వ్యవస్థ నిర్వహించాలంటే దానికి తగిన వ్యవస్థల నిర్వహణకు ఎంతో వ్యయప్రయాసలు అవసరం. ఈ విషయంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) బియ్యం, గోధుమలను ఏ విధంగా సేకరిస్తోందో, ఎలా నిల్వచేసి విక్రయిస్తోందో ఉదాహరణగా చెప్పవచ్చు. బియ్యం, గోధుమల సేకరణ, నిల్వ, విక్రయాలకు ఎఫ్‌సిఐ చేసే వ్యయం, ప్రైవేట్ వ్యాపారులు చేసే ఖర్చు కన్నా ఎంతో ఎక్కువగా ఉంటోందని జోషి ఉదహరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వివాదాస్పద వ్యవసాయ చట్టాల పరిశీలనకు సుప్రీం కోర్టు నియమించిన నిపుణుల కమిటీలో జోషి సభ్యునిగా 2020 వరకు పనిచేశారు. జోషి పరిశీలన ప్రకారం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను చట్టబద్ధం చేయడం అంటే ప్రైవేట్ వ్యాపారస్థుడ్ని పూర్తిగా కనుమరుగు చేయడమే అవుతుంది. అయితే ఈ మేరకు ప్రభుత్వం ఎఫ్‌సిఐ రీతిలో ప్రతి పంట సేకరణకు, నిల్వకు, విక్రయానికి కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంటుంది. అలాగే దీనికి అనుసంధానంగా కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయక తప్పదు. ఇవన్నీ సమకూర్చాలంటే భారీ ఎత్తున పెట్టుబడులు చాలా వరకు భరించవలసి వస్తుంది. పంటలకు లాభదాయకమైన ధరలు రావాలంటే ధరల లోటును భర్తీ చేసే వ్యవస్థ తప్పని సరి. అంటే కనీస మద్దతు ధరకు మార్కెట్ రేటుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేయడం. ధరల బీమా వ్యవస్థ, పంటకు గిట్టుబాటు ధర ముందుగా నిర్ణయించడం, అది వచ్చేవరకు గిడ్డంగిలో పంటకు భద్రత, నాణ్యత పరిరక్షణ వంటి గిడ్డంగి రశీదు పద్ధతి (వేర్‌హౌస్ రిసీఫ్ట్) ని అనుసరించడం వల్ల రైతులకు మేలే జరుగుతుంది. మిగులు ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించే వాణిజ్య విధానాన్ని ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది. డిఎఫ్ఐ కమిటీ సిఫార్సు చేసిన పంటకు రిజర్వు ధర (ఎంఆర్‌పి) అనేది చాలా కష్టతరమైనది. ఒక జిల్లాలో ఎకరాకు వచ్చే దిగుబడి బట్టి పంటకు రిజర్వు ధర ఆధారపడి ఉంటుంది. అన్నిచోట్లా రిజర్వు ధర ఒకేలా ఉండదు. ఇందులో ఆయా ప్రాంతాల వ్యవసాయ పరిస్థితి బట్టి కూడా రిజర్వు ధర నిర్ణయమవుతుంది.

# నవ సమాజ స్థాపన కోసమే ప్రజానాట్య మండలి.. పాట..

## - ప్రజానాట్య రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్





**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జనవరి 23,24 తేదీలలో ప్రజా సాంస్కృతిక ఉత్సవాలను మరియు జనవరి 25,నుండి 28 వరకు జరిగే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదంగా నిర్వహించడం కోసం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కేవల్ కిషన్ భవన్‌లో ప్రజానాట్యమండలి రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరాలు జనవరి 9, 10, 11 తేదీలలో నిర్వహించడం జరుగుతు ంది. ఈ శిక్షణ శిబిరాల్లో మాట, పాట,ఆట తో కళాకారులకు ఈ మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ మూడు రోజులపాటు జరిగే ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాలకు ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రచయిత కామ్రేడ్ కాకం ఆంజనేయులు ప్రిన్సిపాల్ గా వహించారు. ఈ సందర్భంగా జరిగిన శిబిరం లో వేముల ఆనంద్ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు మట్టి మనుషులను ప్రజా పోరాటాలకు సిద్ధం చేసి దోపిడీ పీడనపై ప్రజలు తిరుగుబాటు చేసే విధంగా చైతన్యవంతమైన పాత్ర ప్రజానాట్యమండలి పోషిస్తుందన్నారు. దేశంలో దోపిడీ పీడన అంతరాలు లేని నవ సమాజం సోషలిస్టు సమాజ స్థాపన కోసం దేశంలో సిపిఎం పార్టీ చేస్తున్న కృషికి ప్రజానాట్యమండలి ఒక ఆయుధం లాగా ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకుపోయేదా ంట్లో ప్రజలకు సోషలిస్ట్ చైతన్యం కల్పించే దాంట్లో ముఖ్యమైన పాత్ర పిఎన్ఎం పోషిస్తుందన్నారు ఈరోజు దేశంలో బూర్జువాకళలు సంస్కృతి దేశ ప్రజలను మూఢనమ్మకాల్లో ఉంచుతూ దోపిడీపై తిరుగుబాటు చేయకుండా ప్రజలను విష సంస్కృతి విరజిమ్ముతో ప్రజలను చైతన్యం కాకుండా అడ్డుకునే ప్రయత్నం నేటి సినిమాలు కానీ టీవీ సీరియల్స్ గాని యాంకర్స్ గాని దోపిడి వర్గాలకు భోజనం చేసే విధంగా వారి పాత్రలు వారి సన్నివేశాలు ఉంటున్నాయని అన్నారు అందుకనే దేశంలో విష సంస్కృతికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి నవ సమాజ నిర్మాణం కోసం జరుగుతున్న ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించే విధంగా ప్రజానాట్యమండలి పాటకు నాయకత్వం వహించే నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం జె వినోద్ కుమార్ , ప్రజానాట్యములు రాష్ట్రం సభ్యులు ముత్యాలు, ప్రభాకర్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నాగభూషణ్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, సభ్యులు రాజు, యేసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీరు మాట్లాడితేనేమో ఒప్పు.. అదే విషయం కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది..? రేవంత్‌కు ఆర్ఎస్పీ సూటి ప్రశ్న..!



**సత్యమేవ జయతే హైదరాబాద్ :** ఎలక్ట్రిక్ వాహనాల గురించి మీరు మాట్లాడితేనేమో ఒప్పు.. అదే విషయం కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. హైటెక్ సిటీలోని సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని, హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు.

నాడు కేటీఆర్ తలపెట్టిన మొబిలిటీ వ్యాలీ ఐడియాను కవర్ పేజీ మార్చి రేవంత్ రెడ్డి భలే తస్కరించారు అని ఆర్ఎస్పీ విమర్శించారు. ఇవాళ నిర్వహించిన సీఐఐ సమావేశంలో ఆద్యంతం ఎలక్ట్రిక్ వాహనాల గురించే మీరు మాట్లాడారు. నిజానికి ఐదేండ్ల క్రితమే కేటీఆర్ వీటి గురించి జీవోలు తీసుకొచ్చారు. ఇండస్ట్రీలో ఆ బజ్ సృష్టించడానికే ఫార్ములా-ఈ రేసులను తీసుకొచ్చారు. దాన్ని మీరు అవినీతి అని అంటున్నారు. ఏలాంటి చర్చకు కూడా మీరు సిద్ధంగా లేరు. ఎందుకు..? అని రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అసలు మీ ఫ్యూచర్ సిటీకి, మొబిలిటీ వ్యాలీకి తేడా ఏమిటో చెప్పండి అని రేవంత్‌కు ఆర్ఎస్పీ సవాల్ విసిరారు. ఈ రోజు మీ మాటల్లో కొన్ని .. ఫ్యూచర్ సిటీని కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించాం. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా అమ్ముడవుతున్న రాష్ట్రం తెలంగాణ. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్‌లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మించబోతున్నాం. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుంది. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఈవీలు, సోలార్ వంటి పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు కాబోతున్నాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మాతో కలిసి రండి.. కలిసి అద్భుతాలు సృష్టిద్దాం.. భారతదేశంలోనే కాదు%౫% ప్రపంచంలోనే అత్యున్నత వ్యాపార సౌలభ్యాన్ని నేను మీకు అందిస్తాను అని రేవంత్ వ్యాఖ్యానించినట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మీరు మాట్లాడితేనేమో ఒప్పు, అదే విషయం కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది? అసలు ఇందులో నేరమెక్కడున్నది..? మీరూ రోజూ కక్ష సాధింపులు చేస్తూ ప్రభుత్వ పాలసీలన్నింటి మీద అక్రమ కేసులు పెడుతూ పోతే ఏ అధికారి పనిచేస్తడు, ఏ కంపెనీ పెట్టుబడులు పెడ్తది..? చెప్పండి..? అని ఆర్ఎస్పీ నిలదీశారు. మీ బంధువులకు, బినామీలకు అప్పజెప్పినంత ఈజీ కాదు పారిశ్రామిక అభివృద్ధి రేవంత్ రెడ్డి. రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని కష్టపడాల్సి ఉంటది. ఇందులో ఎన్నో నిరాశలు తిరస్కారాలు ఉంటయి. మీ పక్కన ఉన్న అధికారులను అడగండి చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

## - షాదీ ముబారక్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**సత్యమేవ జయతే - చౌదరిగూడ :** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లేడు చౌదరిగూడ మండలానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. తహసీల్దార్ జగదీశ్వర్, ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, చౌదరిగూడ, కొందుర్గు మండలాల అధ్యక్షులు రాజు, కృష్ణారెడ్డి, నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, ఆంజనేయులు, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, ఎజాస్ అలీ, సలీం, బాలరాజు, గోపాల్, శివమౌళి, యాదయ్య, రజిత, యాదగిరి గౌడ్, గోబ్రియానాయక్, లింగం గౌడ్, భాస్కర్, రవి, జగన్ మోహన్, రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





చైనా మాంజా దారం అమ్ముతే చట్టారిత చర్యలు తప్పవు. ఎస్సై పోచయ్య.: సత్యమేవ జయతే: రేగోడు.: చైనా మంజ అమ్మకాలు జరిపిన దుకాణదారులపై చట్ట రిత్యా చర్యలు తప్పవని ఎస్సై పోచయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు అమ్మకాలు జరిపే దుకాణదారులు చైనా మాంజా అమ్మ కూడదని సూచించారు. చైనా మాంజా అమ్ముతే చట్టా రిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సంగారెడ్డి జిల్లా వాసికి వరించిన విద్యాశ్రీ అవార్డు




**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన వైద్యులు శ్రీకాంత్ కు ఈరోజు హైదరాబాద్ లోని మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాశ్రీ అవార్డు వరించింది. ఇతడు ప్రస్తుతం ఉస్మానియ ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రోఫేసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇతడు న్యూరోసర్జన్ విభాగంలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేయడము జరిగింది.అతను చేస్తున్న వైద్య సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానము చేయడము జరిగింది.

# శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవం

## - పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మల్లప్ప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖః సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరి నాథ్ రెడ్డి, జంగా రెడ్డి, విక్రమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు ఎస్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు, కొలన్ జీవన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు చారీ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా దారం అమ్ముతే చట్టారిత చర్యలు తప్పవు : ఎస్సై పోచయ్య



**సత్యమేవ జయతే: రేగోడు :** చైనా మంజ అమ్మకాలు జరిపిన దుకాణదారులపై చట్ట రిత్యా చర్యలు తప్పవని ఎస్సై పోచయ్య అన్నారు. శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు అమ్మకాలు జరిపే దుకాణదారులు చైనా మాంజా అమ్మ కూడదని సూచించారు. చైనా మాంజా అమ్ముతే చట్టా రిత్య చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా,వెంకటేశ్వర స్వామి మరియు అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్న పట్లొల్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు





**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మండలం హన్మంతరావు పేట్‌లోని పురాతనమైన వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనం మరియు కర్ణాటక రాష్ట్రం బీదర్ పట్టణం లో ప్రసిద్ధి చెందిన కుంబర్వాడ అగ్రారం శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్లొల్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,సర్వేశ్,సామాల సంగన్నా,శ్రీనివాస్, హొన్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ప్రేమజంట ఆత్మహత్య..



**సత్యమేవ జయతే - నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టు వద్ద విషాదం నెలకొంది. ఓ ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రేమికుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి వద్ద హరిత రెస్టారెంట్‌లో నిన్న మధ్యాహ్నం ఓ ఇద్దరు ప్రేమికులు ఓ గదిని అద్దెకు తీసుకున్నారు.అయితే ఇవాళ మధ్యాహ్నం వరకు కూడా గది తెరవకపోవడంతో.. రెస్టారెంట్ సిబ్బంది అప్రమత్తమైంది. పోలీసుల సమక్షంలో ఆ గది తలుపులు తెరిచి చూడగా ప్రేమికులిద్దరూ ఉరేసుకున్న దృశ్యం కనిపించింది.

పోలీసులు డెడ్‌బాడీలను కిందకు దించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రేమికులను నారాయణఖేడ్ పరిధిలోని నిజాంపేట్ వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులను ఉదయ్‌కుమార్(21), మౌనిక(19)గా పోలీసులు నిర్ధారించారు. ఇరు కుటుంబాల పెద్దలు వీరి ప్రేమ పెళ్లికి అంగీకరించకపోవడంతోనే సూసైడ్ చేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. మృతుల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# చైనా మాంజా దారం అమ్ముతే చట్టారిత చర్యలు తప్పవు.

## - కొండాపూర్ సిఐ డి. వెంకటేష్




**సత్యమేవ జయతే కొండాపూర్ :** చైనా మంజ అమ్మకాలు జరిపిన దుకాణదారులపై చట్ట రిత్యా చర్యలు తప్పవని సిఐ డి.వెంకటేష్ అన్నారు. శుక్రవారం సత్యమేవ జయతే పత్రికతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు అమ్మకాలు జరిపే దుకాణదారులు చైనా మాంజా అమ్మ కూడదని ఇది జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశానుసారం చైనా మాంజా అమ్ముతే చట్టా రిత్య చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి మాంజలు గాలిపటాలు అమ్మే దుకాణదారులు ఇప్పటికైనా చైనా మాంజాను అమ్మకూడదని ఈ సందర్భంగా ఆయన కోరారు. అదేవిధంగా గాలిపటాలు ఎగిరేసే యువకులు గాని విద్యార్థులు గాని చూసి ఎగిరివేయాలని బిల్డింగ్ల పైన ఎగిరి వేసేటప్పుడు రైలింగ్ లు ఉన్న బిల్డింగ్ ల పైన మాత్రమే చూసి గాలిపటాలు ఎగిరివేయాలని. విద్యార్థులు కానీ యువకులు గాని గాలిపటాలు ఎగిరేసే ముందు తగిన సూచనలు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు వైర్లకు పడ్డ గాలిపటాలను పట్టి గుంజకూడదని దీని ద్వారా వైర్లు వైర్లు ఆనుకొని షార్ట్ సర్క్యూట్ జరుగుతాయని దీనిద్వారా ప్రాణాపాయ ఇబ్బందులు కూడా తలెత్తుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా కొండాపూర్ మండల ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# కాశ్మీర్ లోయలో మరో సొరంగం.. గేమ్ ఛేంజర్ కానున్న టన్నెల్ ప్రాజెక్ట్!




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి 13న జెడ్ మోడ్ టన్నెల్‌ను ప్రారంభించనున్నారు. 8,500 అడుగుల ఎత్తులో ఉన్న, 6.5 కి.మీ పొడవైన వ్యూహాత్మక సొరంగం శ్రీనగర్-లేహ్ హైవేపై నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను అన్ని సీజన్లలో సందర్శించదగిన ప్రదేశంగా మార్చడానికి మొదటి అడుగు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి నిరంతరాయంగా కనెక్టివిటీని అందిస్తుంది. కాశ్మీర్ లోయలో చలికాలం కురిసే మంచు రవాణా వ్యవస్థను స్తంభింపజేస్తుంది. లోయను దాటి ఎటు వెళ్లాలన్నా ఎత్తైన హిమాలయ పర్వత శిఖరాలను దాటి వెళ్లాల్సి ఉంటుంది. ఎత్తైన ప్రాంతాల్లో కొన్ని అడుగుల నుంచి మీటర్ల ఎత్తున కురిసే భారీ హిమపాతం రోడ్డు మార్గాలను పూర్తిగా మూసేస్తుంది. దీంతో కొన్ని నెలల పాటు ఆయా పర్వతాల మీదుగా సాగే ప్రయాణాలు నిలిచిపోతుంటాయి. పర్వత శ్రేణుల్లో నివసించే గ్రామాలు, పట్టణాలకు బయటి ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోతుంటాయి. ఈ పరిస్థితిని నివారించాలంటే పర్వతాలను అడ్డంగా తొలుస్తూ సొరంగాలను నిర్మించాల్సిందే..!ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అదే పని చేస్తోంది. శ్రీనగర్‌ను రోడ్డు మార్గంలో నిరంతరం అనుసంధానించేందుకు అన్ని వైపులా టన్నెళ్లను నిర్మిస్తోంది. జమ్ము నుంచి శ్రీనగర్ చేరుకునే మార్గంలో చెనాని %-% నష్రి మధ్య నిర్మించిన డా. శ్యామప్రసాద్ ముఖర్జీ టన్నెల్, బనిహాల్ %-% ఖాజీగుండ్ రోడ్ టన్నెల్, జవహర్ టన్నెల్ పలు పర్వతాలను సునాయాసంగా దాటేలా చేస్తున్నాయి. చెనాని-నష్రి మధ్య టన్నెల్ నిర్మించకముందు పట్నిటాప్ మీదుగా సాగించే ప్రయాణానికి దూరాభారంతో పాటు చలికాలంలో హిమపాతం కారణంగా రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించే పరిస్థితులు ఉండేవి. కానీ ఇప్పుడు రోడ్డు మార్గంలో కొండచరియలు విరిగిపడితే తప్ప ఏ కాలంలోనైనా ప్రయాణం చేయడానికి వీలుంది. తాజాగా శ్రీనగర్‌కు బయటి ప్రపంచంతో రైలు మార్గం ద్వారా కనెక్టివిటీని కల్పించేందుకు చీనాబ్ నదిపై ఇంజనీరింగ్ అద్భుతంగా తీర్చిదిద్దిన ‘చీనాబ్ రైల్ బ్రిడ్జి’తో పాటు ఏకంగా 55 టన్నెళ్లను భారత ప్రభుత్వం నిర్మించింది. అతి త్వరలో శ్రీనగర్‌కు నేరుగా రైల్వే కనెక్టివిటీని కల్పిస్తూ ఈ మార్గాన్ని ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇదిలా ఉంటేశ్రీనగర్‌ను మరోవైపు నుంచి లద్దాఖ్ ప్రాంతంలోని కార్గిల్, లేహ్ పట్టణాలతో అనుసంధానించే రోడ్డు మార్గంలోనూ పలు టన్నెళ్లను కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. అందులో గండేర్‌బల్ జిల్లాలో నిర్మించిన జెడ్-మోర్హ్ (%గ-మీా=ఎ%) టన్నెల్ ప్రారంభానికి సిద్ధమైంది. ఈ టన్నెల్ శ్రీనగర్ %-% సోనామార్గ్ మధ్య ప్రయాణదూరాన్ని తగ్గించడంతో పాటు హిమపాతం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి నిరంతరాయంగా కనెక్టివిటీని అందిస్తుంది. హిందూ తీర్థయాత్రల్లో అత్యంత క్లిష్టమైన ‘అమర్‌నాథ్ యాత్ర’లో సోనామార్గ్ ఒక కీలక మజిలీ. బాల్తాల్ బేస్ క్యాంప్ చేరుకోవాలంటే సోనామార్గ్ పట్టణాన్ని దాటుకుని వెళ్లాల్సి ఉంటుంది. పైగా అమర్‌నాథ్ యాత్రలో హెలీకాప్టర్ ద్వారా వెళ్లేవారు సోనామార్గ్‌లోని హెలీప్యాడ్ నుంచే వెళ్లాల్సి ఉంటుంది. ఆధ్యాత్మికంగానే కాదు, పర్యాటకంగానూ సోనామార్గ్ కీలక ప్రాంతం. అనేక అడ్వెంచర్ టూర్స్, మంచుపై క్రీడలు ఇక్కడ జరుగుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తూ ఉంటారు. ఆధ్యాత్మికం, పర్యాటకం కంటే కూడా భారత ప్రభుత్వానికి ఈ టన్నెల్ వ్యూహాత్మకంగా కీలకంగా మారనుంది. శ్రీనగర్ %-% లేహ్ మార్గంలో ఉన్న ద్రాస్, కార్గిల్ పట్టణాలకు చేరుకోవాలన్నా ఇదే మార్గం నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సముద్రమట్టానికి 3,528 మీటర్ల (11,578 అడుగుల) ఎత్తున ఉన్న జోజిలా పాస్ మీదుగా ప్రయాణం సాగించాలి. హిమపాతం కారణంగా నవంబర్ నుంచి మే నెల వరకు జోజిలా పాస్ ప్రయాణం చేయడానికి వీల్లేగుండా మూసుకుపోతుంది. గతంలో కార్గిల్ ప్రాంతంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా.. భారత్ ఏకంగా యుద్ధం చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతా బలగాలపై దాడులకు తెగబడ్డారు. ఒకవేళ కార్గిల్ ఉగ్రవాదుల హస్తగతమైతే.. శ్రీనగర్ %-% లేహ్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవి. అందుకే భారతదేశ రక్షణలో ఈ మార్గం కీలకం, వ్యూహాత్మకం. ఈ క్రమంలో శ్రీనగర్ %-% లేహ్ మార్గం (%చీఎ% 1)లో ప్రతికూల వాతావరణం, తీవ్ర హిమపాతం సమయంలోనూ రవాణా వ్యవస్థకు విఘాతం కలుగకుండా ఉండేందుకు పలు సొరంగాలను భారత సర్కారు నిర్మిస్తోంది. ఇవి రవాణా వ్యవస్థతో పాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకంగా మారనున్నాయి. జోజిలా పాస్ కంటే ముందుగా వచ్చే జెడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణం పూర్తిచేసుకోగా, 14.2 కి.మీ పొడవుతో జోజిలా టన్నెల్ వడివడిగా నిర్మాణం జరుపుకుంటోంది. ఏడాది పొడవునా శ్రీనగర్ %-% లేహ్ మధ్య రాకపోకలు సాగించడంలో జోజిలా టన్నెల్‌తో పాటు జెడ్-మోర్హ్ టన్నెల్ కీలకమైనవి. మొత్తం 6.5 కి.మీ పొడవైన జెడ్-మోర్హ్ టన్నెల్‌ను జనవరి 13న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. దీని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2,400 కోట్లు వెచ్చించింది. జమ్ము-కాశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో ద్రాస్, కార్గిల్ సెక్టార్లలో భద్రతా విధులు నిర్వహించే సైనికులకు సైతం ఈ టన్నెల్ కీలకంగా మారనుంది. ప్రధాని స్వయంగా టన్నెల్ ప్రాంతానికి చేరుకుని ప్రారంభించనున్నారు. ప్రధానితో పాటు ఈ కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హాజరుకానున్నారు. తొలుత ప్రధాని వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని చర్చ జరిగింది. కానీ వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టును మోదీ భౌతికంగా అక్కడికి చేరుకుని ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది.

## మకరజ్యోతికి వెళ్తున్నారా..? తిరుపతి ఘటనతో అప్రమత్తమైన శబరిమల..!



తిరుపతి తొక్కిసలాట ఘటనతో దేశవ్యాప్తంగా ప్రముఖ ఆలయాల అధికారులు అలర్ట్ అయ్యారు. కేరళలోని అయ్యప్ప సన్నిధానం శబరిమలలో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. గతంలో జరిగిన విషాద ఘటనల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మకరజ్యోతి దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో తొక్కిసలాట ఘటనతో దేశవ్యాప్తంగా కలకలం రేగింది. తిరుపతి ఘటన నేపథ్యంలో.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కలవరం మొదలైంది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే ఆలయాల అధికారులు అప్రమత్తమయ్యారు. తిరుపతి ఘటన నేపథ్యంలో%ా%అన్ని ఆలయాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. భారీ జన సందోహాలు వస్తున్న నేపథ్యంలో%ా%ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. దేశంలో పలు ప్రముఖ ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో గతంలోనూ ఎన్నో తొక్కిసలాట ఘటనలు జరిగాయి. వదంతులు, భయాలు, కొందరి తొందరపాటు చర్యలతో ఎన్నో ప్రాణాలు గాల్లో కలిశాయి. దక్షిణాదిలో ప్రసిద్ధిచెందిన కేరళ శబరిమల పుణ్యక్షేత్రంలో జరిగిన విషాదాన్ని ఇప్పటికీ ఎవరూ మరిచిపోలేదు. 2011 జనవరి 14న జరిగిందీ దారుణం. శబరిమల పరిధిలోని పుల్లమేడు దగ్గర భక్తుల పైకి జీపు దూసుకెళ్లటం తొక్కిసలాటకు కారణమైంది. ఈ దుర్ఘటనలో 104మంది మరణించారు. మకరజ్యోతి దర్శనాల్లో తొక్కిసలాటలు, చావు కేకలతో అప్పట్లో కేరళ ఉలిక్కిపడింది. తిరుపతి ఘటనతో, మరోసారి గత విషాదాలను, చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకుంది శబరిమల. ఇక మకరవిళక్కు.. జనవరి 14వ తేదీన సంక్రాంతి నాడు రానుంది. ఆ రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు.. మకరజ్యోతి ముమ్మార్లు కనిపిస్తుంది. ఇప్పటికే లక్షలాది మంది భక్తులతో శబరిమల కిటకిటలాడుతోంది. ఇక మకర జ్యోతి దర్శనం ఇచ్చే రోజున ఆ జన సందోహం.. మరింత భారీగా పెరగనుంది. ఆ సమయంలో ఎలాంటి తోపులాటలు, తొక్కిసలాటలకు తావు ఇవ్వకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. మకర జ్యోతి దర్శనం కోసం ఇప్పటికే శబరిమలకు లక్షలాదిగా పోటెత్తారు భక్తులు. అయితే తిరుపతి తొక్కిసలాట ఘటనతో శబరిమల ఆలయ అధికారులు అప్రమత్తం అయ్యారు. మకరజ్యోతి నాడు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆన్‌లైన్ దర్శనాల టికెట్ల సంఖ్యను అధికారులు కుదించారు. జనవరి 13వ తేదీన 50 వేల మందికి ఆన్‌లైన్ స్లాట్లు కేటాయించారు. జనవరి 14వ తేదీన 40వేలమందికి, 15న 60 వేలమంది.. ఆన్‌లైన్ దర్శన టికెట్లను బుక్ చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శబరిమల అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## బడికి సెలవిస్తారనీ 23 స్కూళ్లకు బాంబు బెదిరింపులు..




తమ స్కూల్లో పరీక్షలు జరిగే సమయంలో.. పరీక్షకు ఎలాగైనా దుమ్మా కొట్టాలని ఓ విద్యార్థి చేసిన పని ఢిల్లీ సర్కార్ గజగజ వణికిపోయింది. కంటిమీద కునుకులేకుండా తెగ హైరానాపడిపోయారు. చివరకు అది రాజకీయ వివాదాలకు కూడా దారి తీసింది. ఇన్ని దారుణాలకు దారి తీసిన అసలు దొంగను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. తీరా చూస్తే అతడో స్కూల్ విద్యార్థి..దేశ రాజధాని ఢిల్లీలో స్కూళ్లకు ఇటీవల వరుసగా బాంబు బెదిరింపు మెయిల్స్ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ బెదిరింపుల వెనుక ఉన్న అసలు దొంగను ఢిల్లీ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని ఓ స్కూల్లో చదువుతున్న విద్యార్థి పనేనని తెలుసుకున్న పోలీసులు షాకయ్యారు. స్కూల్ ఎగ్జామ్స్ తప్పించుకునేందుకే పలు స్కూళ్లకు బాంబ్ బెదిరింపు మెయిల్స్ పంపినట్లు గుర్తించారు. దీంతో పోలీసులు 12వ తరగతి చదువుతున్న సదరు విద్యార్థిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకెళ్తే..ఢిల్లీలోని పలు స్కూళ్లకు దాదాపు 6 సార్లు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో.. అధికారులు కంటిమీద కునుకులేకుండా తెగ హైరానాపడిపోయారు. ఇది ఓ స్కూల్లో చదువుతున్న 12వ తరగతి చేసిన నిర్వాకంగా తాజాగా పోలీసులు గుర్తించారు. అయితే ప్రతిసారి తన స్వంత స్కూల్ మినహా.. మిగితా స్కూళ్ల పేరు మీద బాంబ్ బెదిరింపు మెయిల్స్ చేసేవాడు. తనపై అనుమానం రాకుండా ఉండేందుకే ఇలా ప్లాన్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆయా స్కూళ్లను ట్యాగ్ చేస్తూ ఒకేసారి పలు స్కూళ్లకు బెదిరింపు మెయిల్స్ చేసేవాడు. ఓ సారైతే ఏకం 23 స్కూళ్లకు ఒకేసారి మెయిల్ పంపించాడు. స్కూల్‌లో పరీక్షలు తప్పించుకునేందుకే సదరు మైనర్ విద్యార్థి బాంబు బెదిరింపు మెయిల్స్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఆ బెదిరింపుల వల్ల ఎగ్జామ్స్ రద్దు అవుతాయని, స్కూళ్లకు కూడా సెలవులు వస్తాయన్న ఉద్దేశంతో విద్యార్థి ఇలా చేసినట్లు పసికట్టారు. గత కొద్ది వారాల్లోన ఢిల్లీలో డజన్ల సంఖ్యలో ఉత్తుత్తి బాంబు బెదిరింపులు మెయిల్స్ రావడంతో అప్రమత్తమైన అధికరాలు పటిష్ట నిఘా పెట్టారు. దీంతో గతకొన్ని వారాల పాటు ఢిల్లీ అధికారులంతా టెన్షన్ పడ్డారు. ఇలా బాంబ్ బెదిరింపు మెయిల్స్ వచ్చిన వెంటనే సంబంధిత స్కూళ్లను ఖాళీ చేసి బాంబ్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లు ఆయా క్యాంపస్‌లను తమ స్వాధీనంలోకి తీసుకునేవి. అటు మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా ఢిల్లీలో ఇలాంటి శాంతాభద్రతల సమస్య ఎప్పుడూ తలెత్తలేదని తలపట్టుకున్నారు. పురం, పశ్చిమ్ విహార్‌లోని %+ణ% గోయెంకా స్కూల్‌తో సహా మొత్తం 40 స్కూళ్లకు బాంబ్ బెదిరింపు ఇమెయిల్స్ వచ్చాయి. ఆయా స్కూళ్లలో బాంబులు అమర్చామని, వాటిని నిర్వీర్యం చేసేందుకు 30 వేల డాలర్లు ఇవ్వాలని ఈ మెయిల్‌లో డిమాండ్ చేసేవారు. ఇదిలా ఉంటే ఈ వ్యవహారం రాజకీయంగానూ తీవ్రదుమారం లేపింది. బాంబు బెదిరింపులు శాంతిభద్రతల పరిస్థితిపై మోదీ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి అతిషి దూషించడంతో రాజకీయ వివాదానికి దారితీసింది. దేశ రాజధానిలో పోలీసులు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోనే ఉన్నారని, అది ఢిల్లీ ప్రభుత్వం కిందకు రాదని, ఇలాంటి నకిలీ బెదిరింపు మెయిల్స్ తరచూ వస్తున్నాయని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇటీవల కాలంలో ఢిల్లీలో స్కూళ్లతోపాటు, అనేక ఎయిర్ పోర్టులకు నకిలీ బాంబ్ బెదిరింపులు వచ్చాయి. ఇది అధికారులలో తీవ్రభయాందోళనలకు దారితీసింది. ఈ నకిలీ మెయిల్స్‌కు సంబంధించి 25 ఏళ్ల వ్యక్తిని ఢిల్లీ పోలీసులు గత ఏడాది అదుపులోకి తీసుకున్నారు. మరోమారు బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో ముంబైలో 17 ఏళ్ల డ్రాపౌట్‌ని అదుపులోకి తీసుకున్నారు. తాజాగా 12వ తరగతి విద్యార్థిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

## భారతదేశపు అత్యంత చౌకైన ఏసీ రైలు.. కి.మీ కేవలం 68 పైసలే..!



: భారతీయ రైల్వే ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉంది. దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉంది. ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఇక ఎక్స్‌ప్రెస్‌లో ట్రైన్‌లో టికెట్ రేట్లు ఎక్కువగా ఉన్నా ఈ ఒక్క ఎక్స్‌ప్రెస్ రైలుకు మాత్రం చాలా తక్కువగా ఉంటుంది. భారతీయ రైల్వే రైళ్లలో టికెట్ ఛార్జీలు కోచ్, సౌకర్యాలను బట్టి మారుతూ ఉంటాయి. స్లీపర్, జనరల్ కోచ్‌లతో పోలిస్తే %ూజ% కోచ్‌ల ఛార్జీలు ఎక్కువ. కోచ్‌లో ఏసీ రైళ్ల ఛార్జీలు స్లీపర్ కంటే రెండింతలు ఎక్కువగా ఉంటుంది. అందుకే చాలా మంది ప్రయాణికులు అందులో వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపరు. ఆ రైలును ‘రాజధాని’ అని పిలుస్తారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్, నమో భారత్, రాజధాని, శతాబ్ది వంటి రైళ్లు భారతీయ రైల్వేలకు గర్వకారణం. ఈ రైళ్లలో ఏడాది పొడవునా టిక్కెట్లు ఫుల్‌గానే ఉంటాయి. డిమాండ్, సీట్ల లభ్యతను బట్టి రైళ్లలో డైనమిక్ ఛార్జీలు ఉంటాయి. అందువల్ల కొన్నిసార్లు ఈ రైళ్ల ఛార్జీలు విమాన టిక్కెట్‌తో సమానంగా ఉంటాయి. అయితే మీకు చెప్పబోయే రైలు దేశంలోనే అత్యంత చౌకైన రైలు. ఈ ఏసీ కోచ్ రైలు ఛార్జీ అతి తక్కువ ఉంటుంది. ఛార్జీలు తక్కువగా ఉన్నందున దాని వేగం తక్కువేమి ఉండదు. స్పీడ్ పరంగా ఈ రైలు వందే భారత్, రాజధాని ఎక్స్‌ప్రెస్‌లతో పోటీ పడుతుంది. రాజధాని, శతాబ్ది, వందే భారత్ వంటి రైళ్ల మాదిరిగానే ఈ రైలు పూర్తిగా ఎయిర్ కండిషన్డ్. కానీ ఛార్జీల పరంగా ఈ రైళ్ల కంటే చాలా తక్కువ ధర. భారతదేశంలో ఖరీదైన రైళ్లకు కొరత లేదు. చాలా లగ్జరీ రైళ్లు అందుబాటులో ఉన్నాయి. టికెట్ ధర తక్కువగా ఉన్న రైలు పూర్తిగా ఎయిర్ కండిషన్‌తో ఉంటుంది. దేశంలోనే అత్యంత చౌకైన రైలుగా పేరుగాంచింది. భారతదేశపు అత్యంత చౌకైన రైలు పేరు గరీబ్ రథ్. ఈ ఏసీ కోచ్ రైలు ధర కిలోమీటరుకు 68 పైసలు మాత్రమే. ఈ ఛార్జీతో మీరు ఏసీ కోచ్‌లో ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. పూర్తిగా ఏసీ కోచ్‌లతో కూడిన ఈ రైలును పేదల రాజధాని ఎక్స్‌ప్రెస్ అంటారు. తక్కువ డబ్బుతో ఏసీ కోచ్‌లలో ప్రయాణించే ఆనందాన్ని ప్రజలకు అందించేందుకు ఈ రైలును ప్రారంభించారు. 2006 సంవత్సరంలో ఈ రైలును బీహార్‌లోని సహర్సా నుండి అమృత్‌సర్‌కు మొదటిసారిగా నడిపారు. నేడు ఈ రైలు వివిధ నగరాల మధ్య 26 రూట్లలో నడుస్తుంది. ఇది ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-చెన్నై, పాట్నా-కోల్‌కతా వంటి ముఖ్యమైన మార్గాలలో నడుస్తుంది. ఈ రైలు ఏడాది పొడవునా రద్దీగా ఉంటుంది. కన్‌ఫర్మ్‌గా టిక్కెట్టు పొందడం కష్టం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వేగం గంటకు 160 కిమీ మాత్రమే అయినప్పటికీ, ప్రస్తుతం వందే భారత్ రైళ్ల సగటు వేగం గంటకు 66 నుండి 96 కిమీ వరకు ఉంది. గరీబ్ రథ్ రైలు సగటున గంటకు 70 నుండి 75 కి.మీ వేగంతో నడుస్తుంది. గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ చెన్నై నుండి ఢిల్లీ హజ్రత్ నిజాముద్దీన్ మధ్య నడుస్తుంది. ఇది దేశంలోనే అత్యంత ఎక్కువ దూరం ప్రయాణించే గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్. ఈ ట్రైన్ 2075 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఈ రైలు చెన్నై నుండి ఢిల్లీకి 28 గంటల 30 నిమిషాలలో దూరాన్ని చేరుకుంటుంది. ఈ రైలు ధర 1500 రూపాయలు.

## అయ్యో పాపం.! మొబైల్ వాడొద్దన్నారని ఎంత పని చేశాడు.. ఏం చేశాడో తెలిస్తే..!

మహారాష్ట్రలో 17 ఏళ్ల యువకుడు తన మొబైల్‌ను ఉపయోగించడం ఆపేయమన్నందుకు ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన వెంటనే తండ్రి పొలానికి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకున్నాడు. ఈ రెండు ఘటనలతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మహారాష్ట్రలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నాందేడ్‌లో మొబైల్ ఫోన్ వాడనివ్వలేదని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిన వెంటనే తండ్రి కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. దీంతో గ్రామంలో మొబైల్ ఫోన్ల వినియోగంపై చర్చ మొదలైంది. సాంకేతిక యుగం ప్రజల జీవితాలను ఎంత సులభతరం చేసిందో, అదే తరహాలో సమస్యలను కూడా పెంచింది. ఒకవైపు మొబైల్, టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా పనిని సులభతరం చేసుకుంటున్నాం. ఇంకోవైపు మన చెడు అలవాట్లు ఇక్కడే ఏర్పడుతున్నాయి. నాందేడ్‌లోని బిలోలి ప్రాంతంలో అలాంటి ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ఓ యువకుడు తన మొబైల్‌ను ఉపయోగిస్తున్నాడు. అయితే ఈ సమయంలో అతని తండ్రి అతని మొబైల్‌ను లాక్కున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ దురదృష్టకర సంఘటన



నాందేడ్‌లోని బిలోలి తాలూకాలోని ఓ గ్రామంలో చోటుచేసుకుంది. ఇక్కడ 17 ఏళ్ల యువకుడు తన మొబైల్ ఫోన్ కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ యువకుడు తన గదిలో ఉరివేసుకుని తన విలువైన జీవితాన్ని ముగించుకున్నాడు. కుమారుడి మరణవార్త విని అతని తండ్రి కూడా పొలానికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్య చేసుకున్న తండ్రీకొడుకులు ఓంకార్ పైల్వార్, రాజు పైల్వార్‌గా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ విషయం తెలిసిన వెంటనే బాధితురాలి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొన్నాయి. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో కుటుంబీకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కుటుంబంలోని ఇద్దరి మృతికి మొబైల్ ఫోన్ కారణమవుతుందన్న ఆలోచన తమకు లేదని కుటుంబీకులు చెబుతున్నారు. ఈ సంఘటన మన జీవితాల కంటే మొబైల్ ఫోన్‌లు ఎలా విలువైనవిగా మారాయని సమాజాన్ని ఆలోచించేలా చేసింది.

# ఊపిరాడని గదుల్లో బందీలుగా చేసి రాజకీయ ఖైదీలపై చిత్రహింసలు

"మీరు ఇక ఊపిరి తీసుకోలేనంత వరకు వారు గాలి ఆడని గదిలో మిమ్మల్ని బంధించే ఉంచుతారు. వెనెజ్వేలాలో రాజకీయ ఖైదీల చిత్రహింసల చాంబర్లవి."20 ఏళ్ల జువాన్ తన కథ చెప్పడం ఇలా మొదలుపెట్టారు. "వాళ్లు ఇప్పటికే నన్ను చిత్రహింసలు పెట్టారు. కానీ వారు నా గొంతు నొక్కలేకపోయారు. నన్ను మాట్లాడనీకుండా చేయలేకపోయారు. నాకు మిగిలింది నా గొంతు ఒక్కటే" అని అన్నారాయన.గత ఏడాది జులై 28న జరిగిన అధ్యక్ష ఎన్నికలప్పుడు తనను నిర్బంధించిన తర్వాత వెనెజ్వేలా భద్రతా బలగాలు తనను శారీరకంగా, మానసికంగా హింసించాయని ఆయన ఆరోపించారు. నికోలస్ మదురో గెలిచారని ఎన్నికల అధికారులు ప్రకటించిన తర్వాత దేశంలో పలుచోట్ల నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఇందులో పాల్గొన్న వారిలో దాదాపు వంద మందిని అరెస్టు చేశారు. అలా అరెస్టు అయిన వారిలో జువాన్ ఒకరు. ఎన్నికల రికార్డులను బయటపెట్టకపోవడంతో ప్రతిపక్షంతో పాటు అనేక దేశాలు ఈ ఫలితాలను, వెనెజ్వేలా ఎన్నికలను మోసపూరితమని ఆరోపించాయి. ఎవరెవరిని అరెస్టు చేశారనేదానిపై ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టు ప్రారంభం నాటికి '2,229 మంది ఉగ్రవాదులను బంధించాం' అని మదురో చెప్పారు. అరెస్టుల్లో ఏమైనా అన్యాయం జరిగి ఉంటే సరిదిద్దాలని మదురో పిలుపునిచ్చిన తర్వాత నవంబరు మధ్యలో జువాన్ జైలు నుంచి విడుదలయ్యారు. నిర్బంధంలోకి తీసుకున్నవారిలో చాలామందిని చిత్రహింసలు పెట్టారని ఆ యువకుడు ఆరోపించారు. కుళ్లిన ఆహారం పెట్టారని, తిరుగుబాటులో చురుకుగా పాల్గొన్నవారిని చిత్రహింసలు పెట్టే చాంబర్లలో బంధించారని ఆ యువకుడు తెలిపారు. ఎన్నికల ప్రచారం సమయంలో తనకు ఓ ఆశ కనిపించిందని, చాలామంది మార్పు కోసం ఓటెయ్యాలని భావించారని ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కార్యకర్త అయిన జువాన్ చెప్పారు.అయితే ఎప్పుడైతే ఆదివారం అర్ధరాత్రి తర్వాత మదురో విజయంపై ప్రకటన వెలువడిందో అప్పుడు పరిస్థితి మారిపోయింది. అప్పటిదాకా పండగ వాతావరణంలో ఉన్న ప్రజలు గందరగోళానికి గురయ్యారని, అది ఆగ్రహంగా పరిణమించిందని ఆయన వెల్లడించారు.ఫలితం మోసపూరితమైనదిగా భావించిన వేలామంది వెనెజ్వేలా ప్రజలు వీధుల్లో నిరసనలకు దిగారు.పోలీసుల అణిచివేతను ప్రతిపక్షం, అంతర్జాతీయ సంస్థలు ఖండించాయి. నిరసనల్లో 20 మందికిపైగా చనిపోయి ఉంటారని అంచనా.ఆ మరణాలకు ప్రతిపక్షం, మితవాద, తీవ్రవాద సంస్థలు కారణమని మదురో, ఆయన అధికారులు ఆరోపించారు.





నిర్బంధంలోకి తీసుకున్న 23 మంది కనిపించకుండా పోయారని వెనెజ్వేలాకు చెందిన ఫోరో పీనల్ అనే ప్రభుత్వేతర సంస్థ తెలిపింది. "వాళ్లిప్పుడు ఎక్కడ ఉన్నారో ఎవరికీ తెలియదు. వారిని అరెస్టు చేశారన్న విషయం మాత్రం కచ్చితంగా చెప్పగలం" అని లాయర్, యాక్టివిస్ట్ గొంజాలో హిమియోబ్ చెప్పారు.నిరసనల తర్వాత కొంతమంది కనిపించకుండా పోయారన్న నివేదికలపై వెనెజ్వేలా ప్రభుత్వం స్పందించలేదు."అరెస్టులు ఏకపక్షంగా జరిగాయి. ఎడ్మండో గొంజాలెజ్‌ను విజేతగా ప్రకటించినప్పుడు సంబరాలు జరుపుకున్నారని, సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు చేశారని ఆరోపిస్తూ అనేక మందిని అరెస్టు చేసినట్లు రికార్డులున్నాయి" అని హిమియోబ్ చెప్పారు."నిరసనల్లో పాల్గొనకుండా, ఏదో ఒక కారణంతో ప్రదర్శనలకు దగ్గరగా ఉన్న వారిని సైతం అరెస్టు చేసిన కేసులున్నాయి" అని ఆయన తెలిపారు.

తన పని తాను చేసుకుంటుండగా ఒక గ్రూప్ వచ్చి తనను అడ్డగించిందని, తనను తీవ్రవాదిగా ఆరోపిస్తూ ముఖంపై ముసుగు వేసి, తనను కొట్టారని ఆ యువకుడు తెలిపారు."నా మీద రసాయనాలు, పెట్రోల్ చల్లారు. తర్వాత డిటెన్షన్ సెంటర్‌కు తీసుకెళ్లారు" అని ఆయన తెలిపారు.చాలా వారాల పాటు వెనెజ్వేలాలోని ఒక జైలులో ఆయన్ను ఉంచారు. తర్వాత రాజధాని కారకాస్‌కు 140 కిలోమీటర్ల దూరంలోని టోకోరాన్‌కు తరలించారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే క్రూరాత్మక జైలు అది.అక్కడే తన జీవితంలోనే అత్యంత దారుణమైన అనుభవాలు ఆయనకు ఎదురయ్యాయి."టొకొరాన్‌కు చేరుకున్న తర్వాత మా దుస్తులు విప్పించారు. కొట్టారు, అవమానించారు. తల పైకెత్తి మేం గార్డులను చూడకూడదు. తలదించుకుని నేలవైపే చూస్తుండాలి" అని జువాన్ గుర్తు చేసుకున్నారు.జువాన్‌కు ఒక చిన్న సెల్ కేటాయించారు. అది 3 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పు ఉంది. ఆ గదిలో ఆయనతోపాటు ఐదుగురు ఉంటారు. అంటే ఆ చిన్నగదిలోనే ఆరుగురు ఉండాలి.ఆ గదిలో మూడు బంక్ బెడ్స్‌ను ఆరు బెడ్స్‌గా ఏర్పాటు చేశారు. ఒక మూలన సెప్టిక్ ట్యాంక్ ఉంది. షవర్‌లా పనిచేసే పైపు ఉంది. అది బాత్‌రూమ్."టొకొరాన్‌లో ఉన్నప్పుడు నేను జైలులో ఉన్నానని అనిపించలేదు, కాన్సన్‌ట్రేషన్ క్యాంప్‌లో ఉన్నట్టే అనుకున్నా. ఆ బెడ్‌లు సన్నని పరుపులున్న కాంక్రీట్ సమాధుల్లా ఉన్నాయి" అని ఆయన చెప్పారు."వాళ్లు నన్ను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలు పెట్టారు. ఎవరినీ నిద్రపోనిచ్చేవాళ్లు కాదు. లేచి, లైన్లో నిల్చోండి అని చెప్పడానికే వారెప్పుడూ వచ్చేవారు.సెల్ వెనక, లైన్‌లో నిల్చోడానికి మమ్మల్ని ఉదయం 5 గంటలకే లేపేవారు. పాస్‌లు, నంబర్లు చూపించమని గార్డులు అడిగేవాళ్లు. ఆరింటికి స్నానం చేయడానికని ఆరు నిమిషాలు నీళ్లు వదిలేవారు.ఒకే ఒక్క షవర్, ఆరుగురికి ఆరే నిమిషాలు. చాలా చల్లని నీళ్లతో ఆ స్నానం చేయాలి. మీరే చివరివారు అయితే ఒంటిమీద సబ్బంతా పోయేలా నీళ్లు పోసుకోవడానికి కూడా టైమ్ సరిపోదు. రోజు మొత్తం అలా సబ్బుతోనే ఉండాలి" అని ఆయన చెప్పారు."తర్వాత బ్రేక్‌ఫాస్ట్ కోసం ఎదురుచూడాలి. కొన్నిసార్లు అది ఉదయం ఆరు గంటలకు వస్తుంది. మిగిలిన సమయాల్లో మధ్యాహ్నం 12 గంటలకు వస్తుంది. డిన్నర్ కొన్నిసార్లు రాత్రి 9 గంటలకు వస్తే, మరికొన్నిసార్లు అర్ధరాత్రి 2 గంటలకు వస్తుంది.భోజనం కోసం ఎదురుచూస్తూ ఉండడం తప్ప చేయగలిగిందేమీ ఉండదు. ఆ చిన్నగది లోపల తిరుగుతూ కథలు చెప్పుకోవడమొక్కటే మేం చేయగలిగింది. రాజకీయాల గురించి కూడా మాట్లాడుకునేవాళ్లం. కానీ చాలా చిన్నగొంతుతో. ఎందుకంటే గార్డులు మా మాటలు వింటే శిక్ష విధిస్తారు" అని ఆయన చెప్పారు.తన తోటివాళ్లలో చాలా మంది నిరాశానిస్పృహలకు లోనై జాంబీల్లా ప్రవర్తించేవారని జువాన్ చెప్పారు. తీవ్రమైన తిరుగుబాటుదారులని వాళ్లకు అనిపించినవారిని, లేదంటే ధైర్యంగా రాజకీయాల గురించి మాట్లాడేవారిని, బంధువులకు ఫోన్ చేసుకుంటామని అడిగేవాళ్లని 'పనిష్మెంట్ సెల్స్'కు పంపేవారు.

టొకొరాన్‌లో పనిష్మెంట్ సెల్స్‌లో ఒకదాంట్లో తానున్నానని జువాన్ చెప్పారు. అక్కడ రెండురోజులకోసారి మాత్రమే భోజనం పెట్టేవారని తెలిపారు."అది చాలా చీకటి గది. ఒక మీటరు పొడవు, ఒక మీటరు వెడల్పు ఉండేది. నాకు చాలా ఆకలిగా ఉండేది. ఈ అన్యాయాలన్నింటి నుంచి ఏదో ఒకరోజు తప్పించుకోగలను అని ఆలోచిస్తూ ఉండేవాడిని" అని ఆయన చెప్పారు.మరో చిత్రహింసల సెల్ పేరు "అడోల్ఫో బెడ్". ఆ సెల్‌లో శిక్ష అనుభవించిన వ్యక్తి చనిపోయిన తర్వాత దానికి ఆ పేరు వచ్చింది."అది చీకటి గది. ఓ చిన్న ఖజానా తరహాలో ఉంటుంది. ఆక్సిజన్ ఉండదు. మీరు ఊపిరి తీసుకోవడం ఆగిపోయేవరకు లేదా మూర్ఛపోయేంతవరకు, లేదా భరించలేక తలుపును బాదడం మొదలుపెట్టేవరకు కొన్ని నిమిషాల పాటు మిమ్మల్ని అక్కడ ఉంచుతారు."వాళ్లు నన్నక్కడ ఐదు నిమిషాలకు పైగా ఉంచారు. నేను చనిపోతున్నాననుకున్నా" అని జువాన్ గుర్తుచేసుకున్నారు.జైలులో వారానికి మూడుసార్లు పదినిమిషాల పాటు వ్యాయామం చేసేందుకు అనుమతిస్తారని, కానీ చాలా మంది తమ సెల్స్‌లోనే ఉండేవారని ఆయన చెప్పారు.

నిర్బంధంలో ఉన్నవారి పరిస్థితులు దయనీయమైనవని ఫోరో పెనాల్‌కు చెందిన హిమియోబ్ చెప్పారు.లాయర్‌ను నియమించుకోవడం వంటి ప్రాథమిక హక్కులు కూడా నిరాకరించారని ఆరోపించారు.వారందరికీ పబ్లిక్ డిఫెండర్లు ఉన్నారు. ప్రభుత్వ అధికారి కానీ ప్రయివేట్ అటార్నీని నియమించుకోవడానికి అవకాశం ఇస్తే.. ఉల్లంఘన ప్రక్రియనంతటినీ ఆమె లేదా ఆయన డాక్యుమెంట్ చేయవచ్చన్న విషయం ప్రభుత్వానికి తెలుసు.అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని 2024 అక్టోబరులో ఐక్యరాజ్యసమితి నిపుణులు రిపోర్టు ఇచ్చారు. అలాగే ఎన్నికల అనంతరం జరిగిన ప్రదర్శనలు, రాజకీయ హింస, అదనంగా బలగాలను వినియోగించడం, కొందరు కనిపించకుండా పోవడం, భద్రాత బలగాలు, ఇతర సాధారణ పౌరుల గ్రూపులు చట్టానికి వెలుపల సాగించిన ఉరితీతలు వంటివాటిపై నివేదికలో వివరించారు. ఈ ఆరోపణలను వెనెజ్వేలా ప్రభుత్వం ఖండించింది. రాజకీయ ఒత్తిళ్ల కోసం అంతర్జాతీయ క్రిమినల్ న్యాయాన్ని ఉపయోగిస్తున్నారని ఆరోపించింది.నిర్బంధంలో ఉన్నవారిని చిత్రహింసలకు గురిచేయడం, వారితో అమానవీయంగా ప్రవర్తించడం వంటివాటిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆఫీస్‌ను ఇంటర్వ్యూ కోసం సంప్రదించగా, ఈ కథనం ప్రచురించే సమయానికి వారి దగ్గరనుంచి ఎలాంటి స్పందనా రాలేదు.'నేను ప్రభుత్వానికి భయపడే ప్రసక్తే లేదు' అని అన్నారు జువాన్.తన సహచరులు వందలాది మంది ఇంకా జైల్లో కష్టాలు పడుతుండడంతో తాను కొంత పశ్చాత్తాపంతో ఉన్నానని జువాన్ అంగీకరించారు.కొన్ని నెలల క్రితం ప్రతిపక్షనేత ఎడ్విన్ శాంటోస్ మరణించారు. అక్టోబరు 25న ఆయన చనిపోయినట్టు గుర్తించారు. భద్రతాదళాలుగా చెప్పుకునే ఓ గ్రూప్ ఆయన్న నిర్బంధించడం కొందరు ప్రత్యక్షంగా చూశారు. ఇది జరిగిన రెండు రోజుల తర్వాత ఆయన చనిపోయి కనిపించారు.

# శ్రీలంక: ఇస్లాంను కించపరిచారంటూ వివాదాస్పద బౌద్ధ సన్యాసికి జైలు శిక్ష

శ్రీలంకలో ఓ అతివాద సన్యాసికి 9 నెలల జైలు శిక్ష పడింది. ఇస్లాంను కించపరిచి, మత విద్వేషాలను రెచ్చగొట్టారంటూ ఆయనకు కోర్టు జైలు శిక్ష విధించింది.పదవీచ్యుతుడైన మాజీ అధ్యక్షుడు గొటాబయ రాజపక్సకు ఆయన సన్నిహితుడు.గాలగోడ జ్ఞానసారా అనే ఈ సన్యాసి 2016లో చేసిన వ్యాఖ్యాలకు గానూ గురువారం(2025 జనవరి 9న) శిక్ష విధించారు.బౌద్ధ సన్యాసులను దోషులుగా తేల్చడం శ్రీలంకలో అరుదు.విద్వేషపూరిత వ్యాఖ్యలు, ముస్లిం వ్యతిరేక హింసకు పాల్పడ్డారనే అభియోగాలపై జ్ఞానసార జైలుకు వెళ్లడం ఇది రెండోసారి.గతంలో బెదిరింపులు, కోర్టు ధిక్కరణకు సంబంధించి ఆరేళ్లు జైలు శిక్ష పడిన కేసులో 2019లో జ్ఞానసారకు అధ్యక్షుడు క్షమాభిక్ష ప్రసాదించారు.తాజాగా కొలంబో మేజిస్ట్రేట్ కోర్టు జ్ఞానసారకు 9నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.2016లో ఓ మీడియా సమావేశంలో ఇస్లాంను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన నేరంపై జ్ఞానసారను డిసెంబరులో అరెస్ట్ చేశారు.

కోర్టు జ్ఞానసారకు జైలు శిక్షతోపాటు 1,500 శ్రీలంక రూపాయల జరిమానా విధించింది.జరిమానా కట్టని పక్షంలో మరో నెలరోజులు అదనంగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు తన ఉత్తర్వులలో పేర్కొంది.తన జైలు శిక్షపై జ్ఞానసార అప్పీలుకు వెళ్లారు. అప్పీలుపై తుది తీర్పు వచ్చేదాకా బెయిల్ మంజూరు చేయాలన్న జ్ఞానసార న్యాయవాది అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది.



శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం కారణంగా 2022లో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగడంతో బలవంతంగా రాజీనామా చేసి, విదేశాలకు పారిపోయిన మాజీ అధ్యక్షుడు గొటాబయ రాజపక్సకు జ్ఞానసార నమ్మకమైన సన్నిహితుడు.సింహళ బౌద్ధ జాతీయవాద గ్రూపుకు నేతృత్వం వహించే జ్ఞానసారను, రాజపక్స పాలనా కాలంలో మత సామరస్యాన్ని కాపాడటానికి ఎటువంటి చట్టపరమైన సంస్కరణలు తీసుకురావాలో సిఫార్సు చేసేందుకు ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్‌కు అధ్యక్షుడిగా చేశారు.రాజపక్స పదవీచ్యుతుడైన తరువాత కిందటేడాది, శ్రీలంకలో ముస్లిం మైనార్టీలపై విద్వేషపూరిత ప్రసంగాలు చేసినందుకు గానూ జ్ఞానసారకు నాలుగేళ్ల జైలు శిక్ష పడింది.అప్పుడు ఆయన అప్పీలుకు వెళ్లి బెయిల్ పొందారు.అదృశ్యమైపోయినట్టుగా అందరూ భావిస్తున్న ఓ రాజకీయ కార్టునిస్టు భార్యను జ్ఞానసార బెదిరించిన కేసులో 2018లో ఆయనకు కోర్టు ఆరేళ్ల జైలు శిక్ష విధించింది.కానీ ఆయన కేవలం 9 నెలల జైలు శిక్షను మాత్రమే అనుభవించారు.తరువాత అప్పటి శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన క్షమాభిక్ష ప్రసాదించారు.

## ఓరి దేవుడో.. ఈ జాలరి పంట పండింది.. ఒకే ఒక్క చేప ఖరీదు రూ.11కోట్లు.. ఎక్కడో తెలుసా..?



ఈ చేప దాని వేగానికి ప్రసిద్ధి చెందింది. దాని పరిమాణం మోటార్ సైకిల్‌తో సమానంగా ఉంటుంది. దీని సగటు వయస్సు 40 సంవత్సరాలు. సముద్రంలో లోతుగా దూకే ఈ చేప తన ప్రత్యేక గుణాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ చేపను కొనుగోలు చేసేందుకు ఓ రెస్టారెంట్ రూ. 11 కోట్లు ఖర్చు చేసింది. దీంతో ఈ వార్త ఇంటర్‌నెట్‌ను సూతం షేక్ చేస్తోంది. "క్వీన్ ఆఫ్ వాటర్" అనే చేప గురించి ఎప్పుడైనా, ఎక్కడైనా విన్నారా..? కానీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పేరు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇక, దాని ధర తెలిస్తే మాత్రం ఖచ్చితంగా మీరు షాక్ అవుతారు. న్యూ ఇయర్ సందర్భంగా జపాన్‌లోని టోక్యోలో నిర్వహించిన చేపల వేలంలో ఈ చేప ధర కలకలం సృష్టించింది. టోక్యోలోని చేపల మార్కెట్‌లో జరిగిన ఈ వేలం రికార్డులను బద్దలు కొట్టింది. కోట్ల రూపాయలకు అమ్ముడుపోయిన ఈ చేప పేరు బ్లూఫిన్ ట్యూనా. దాని స్పెషల్ ఏంటో పూర్తి వివరాల్లోకి వెళితేజపాన్‌లో జరిగిన ఓ వేలంలో 276 కిలోల ట్యూనా చేప ఏకంగా రూ.11 కోట్లు పలికింది. ట్యూనా ఇంత ధర పలకడం విశేషం. టోక్యో ఫిష్ మార్కెట్‌లో ఈ భారీ చేపను వేలం వేశారు. ఈ ట్యూనా కోసం ప్రముఖ రెస్టారెంట్లలో ఒకటైన సుషీ రెస్టారెంట్ 207 మిలియన్ యెన్‌లను (%వి%1.3 మిలియన్లు లేదా రూ.11 కోట్లు) చెల్లించింది. కాగా, 2019లో 276 కిలోల బ్లూఫిన్ ట్యూనా చేప అప్పటి వేలంలో 333.6 మిలియన్ యెన్‌లు (రూ.18 కోట్లకు పైగా) పలికింది.ఈ చేప దాని వేగానికి ప్రసిద్ధి చెందింది. దాని పరిమాణం మోటార్ సైకిల్‌తో సమానంగా ఉంటుంది. దీని సగటు వయస్సు 40 సంవత్సరాలు. సముద్రంలో లోతుగా దూకే ఈ చేప తన ప్రత్యేక గుణాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. 1999 డేటా ప్రకారం, టోక్యో చేపల మార్కెట్‌లో వేలంలో విక్రయించబడిన రెండవ అత్యంత ఖరీదైన చేప. ఈ చేపను కొనుగోలు చేసేందుకు ఓ రెస్టారెంట్ రూ. 11 కోట్లు ఖర్చు చేసింది. దీంతో ఈ వార్త ఇంటర్‌నెట్‌ను సూతం షేక్ చేస్తోంది.

## వోల్కనో టూరిజం ఎలా ఉంటుంది, అగ్నిపర్వతాలకు దగ్గరగా వెళ్లడం భద్రమేనా?





బిటన్ వ్యాపారవేత్త థామస్ కుక్ 1841లో ఒక పర్యటకుల బృందాన్ని మౌంట్ వెసువియస్ అగ్నిపర్వతం దగ్గరకు తీసుకెళ్లారు. అప్పటినుంచి అగ్నిపర్వత పర్యాటకం (వోల్కనో టూరిజం) పెరుగుతూనే ఉంది.అగ్నిపర్వతాల పేలుడును చూడటానికి ప్రస్తుతం లక్షలాది మంది పర్యటకులు ఐస్‌లాండ్, ఇటలీ, హవాయి వంటి ప్రాంతాలకు పోటెత్తుతున్నారు.ఈ అగ్నిపర్వతాలను పర్యాటకులు చూడగలిగే మార్గాలు కూడా పెరుగుతున్నాయి. ఒక ఎత్తయిన ప్రాంతం నుంచి హవాయి వోల్కనోస్ నేషనల్ పార్క్‌లోని అగ్నిపర్వతాన్ని పర్యాటకులు చూడొచ్చు. వనౌతు అంబ్రిమ్ ద్వీపంలోని మండుతున్న అగ్నిపర్వతాన్ని చూడటానికి రాపెలింగ్ (కొండ మీద నుంచి తాడు సహాయంతో కిందకు దిగడం) మార్గం అందుబాటులో ఉంది.ఐస్‌ల్యాండ్‌లోని అత్యంత దర్శనీయ ప్రాంతాల్లో ఒకటి బ్లూ లగూన్ స్పా. అయితే, ఈ ప్రాంతంలోని అగ్నిపర్వతం, 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు అయిదుసార్లు విస్ఫోటనం చెందడంతో బ్లూ లగూన్ స్పాను ఇటీవలే ఖాళీ చేయించారు. అగ్నిపర్వత విస్ఫోటనం జరిగిన గ్రిండావిక్ పట్టణానికి కేవలం 5 కి.మీ దూరంలో బ్లూ లగూన్ స్పా ఉంటుంది. లావా క్షేత్రంలో ఉండటం వల్ల ఈ ప్రాంతం అంతా జియో థర్మల్ శక్తితో సెగలు కక్కుతుంది. అయితే, అగ్నిపర్వత విస్ఫోటనం కారణంగా ఈ ప్రాంతంలో ఎలాంటి మరణాలు నమోదు కాలేదు. కానీ, ఇతర అగ్నిపర్వత క్షేత్రాల్లో పలువురు పర్యటకులు మృతి చెందడంతో అసలు అగ్నిపర్వత పర్యాటకం ఎంత సురక్షితమనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.

న్యూజీలాండ్‌లోని వైట్ ఐలాండ్ వకారి అగ్నిపర్వతం భగభగలాడే ఆవిర్లను ఎగజిమ్మడంతో 22 మంది పర్యాటకులు చనిపోయారు. 25 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంపై 'ద వోల్కనో: రెస్క్యూ ఫ్రమ్ వకారి' పేరుతో 2022లో నెట్‌ఫ్లిక్స్ డ్యాక్యుమెంటరీ వచ్చింది.ఇండోనేసియాలోని సుమత్రా దీవుల్లో ఉన్న అత్యంత యాక్టివ్, పాపులర్ అగ్నిపర్వతాల్లో ఒకటైన మౌంట్ మరాపి అకస్మాత్తుగా దహించేంత వేడిగా ఉన్న బూడిదను వెదజల్లడంతో 23 మంది హైకర్లు చనిపోయారు. డజన్ల మంది గాయపడ్డారు.ఇదంత చూస్తుంటే, వోల్కనో టూరిజం ఎంత వరకు భద్రం అన్న అనుమానం వస్తుంది. అయితే, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సాహసయాత్రికులకు ఇది భద్రమే అని నిపుణులు చెబుతున్నారు.అందులో మొదటిది, అగ్నిపర్వతం చూడబోయే ముందుగా అక్కడి పరిస్థితుల గురించి కాస్త పరిశోధించడం."ఒక అగ్నిపర్వతం దగ్గరకు వెళుతున్నప్పుడు అక్కడి పరిస్థితులపై కాస్తయినా అవగాహన కలిగి ఉండాలి. అక్కడ ఏయే ఆంక్షలు ఉన్నాయి. ప్రజల భద్రత కోసం స్థానిక అధికారులు ఏం చేస్తున్నారో తెలుసుకోవడం ముఖ్యం. భద్రతా సమాచారం కోసం స్థానిక పర్యాటక వెబ్‌సైట్లను చూడాలి. నేషనల్ పార్క్‌లకు వెళ్లినప్పుడు వార్నింగ్ అలర్టులు ఫోన్‌కు వచ్చేలా లాగిన్ అవ్వాలి" అని మాథ్యూ ప్యాట్రిక్ అన్నారు. హవాయి వోల్కనో అబ్జర్వేటరీలో ఆయన జియాలజిస్ట్.

క్రియాశీలంగా ఉన్న అగ్నిపర్వతాన్ని చూడటానికి వెళ్లాలనుకుంటే ఒక మంచి గైడ్‌ను నియమించుకోవడం ఉత్తమం. గ్వాటెమాలాలోని అకాటెనాంగో అగ్నిపర్వతం వంటి కొన్ని ప్రదేశాల వద్దకు వెళ్లేందుకు గైడ్ అక్కర్లేదనే సంగతి నిజమే. కానీ, భద్రత దృష్ట్యా ఒక క్రియాశీల అగ్నిపర్వతం వద్దకు వెళ్లాలనుకుంటే గైడెడ్ టూర్ మంచిది అని ఆయన చెప్పారు."ఒక్కో అగ్నిపర్వతం ఒక్కోలా ఉంటుంది. టూరిస్టులు ఈ విషయం తెలుసుకోవాలి.

సత్యమేవ జయతే





సత్యమేవ జయతే ఉమ్మడి-మెదక్ ఉమ్మడి మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ తరఫున డాక్టర్ సి అంజి రెడ్డి ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి ప్రకటించారు సి అంజి రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర మరియు కేంద్ర నాయకత్వం ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది పట్టభద్రులందరూ ఎన్నికల్లో అందరి మద్దతు మరియు ఆశీర్వాదం ఉండాలని కోరారు

## పండరిపూర్ విఠలేశుడిని దర్శించుకున్న దెగ్లూర్ చంద్రశేఖర మహారాజ్



సత్యమేవజయతే నారాయణఖేడ్ముక్కోటి (వైకుంఠ )ఏకాదశిని పురస్కరించుకుని మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పండరిపూర్ విఠల రుక్మిణి మాత ను దర్శించుకున్న దెగులూర్ కు చెందిన చంద్రశేఖర మహారాజ్ దర్శనం మరియు ప్రత్యేక పూజ చేయడం జరిగింది. ఈరోజు విఠలేషుడు (మహావిష్ణువు)ను దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని మహారాజ్ తన భక్తులకు చెప్పడం జరిగింది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సచివాలయం లో ఏర్పాటు చేసిన కలెక్టర్ల సమావేశం లో పాల్గొన్న - జిల్లా పాలనాధికారి రాజర్షి షా.




సత్యమేవ జయతే -అదిలాబాద్ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు.. లబ్దిదారుల జాబితా ల తయారీ పై సమావేశం.జనవరి 26 న రిపబ్లిక్ డే నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని నిర్ణయం.

## తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మాదారపు హరినాథ్ ఎన్నిక



సత్యమేవ జయతే -ఖమ్మం తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మాదారపు హరినాథ్ ఎన్నికయ్యారు నన్ను ఎన్నుకున్నందుకు ఈ లిసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారికి ఎటువంటి సమస్య వచ్చిన తక్షణమే పెద్దలైన డిప్యూటీ సీ.ఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు నా సంఘం ప్రజలకు ఎప్పుడు అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.

సత్యమేవ జయతే -వికారాబాద్

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి. అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న మర్పల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుని అంత్య క్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా మర్పల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మర్పల్లి గ్రామ ఉపాధ్యక్షులు రమేష్ మిత్ర, మర్పల్లి టౌన్ అధ్యక్షుడు గఫార్, నాయకులు కాజా షరీఫ్, నవీన్ తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, శ్రీకాంత్ రెడ్డి పంపిన 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివి

## తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం ఎ.రేవంత్ రెడ్డి





సత్యమేవ జయతే- హైదరాబాద్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు క్రియాశీల పాత్రను పోషించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం జరిగింది. తెలంగాణలోని వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా చెల్లించాలని, అలాగే, వ్యవసాయానికి పనికి రాని భూములను గుర్తించి వాటిని రైతు భరోసా నుంచి మినహాయించాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ. 12 వేల చొప్పున చెల్లించాలని, ఈ రెండు పథకాలు జనవరి 26 న రిపబ్లిక్ డే నుంచి అమలు చేయాలని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో పాటు ఇతర మంత్రులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయా పథకాల అమలులోని ప్రాధామ్యాలు, తీసుకోవలసిన చర్యలను ముఖ్యమంత్రి గారు కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఈ నాలుగు పథకాల అమలు కోసం రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని ముఖ్యమంత్రి గారు కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. "వ్యవసాయయోగ్యం కాని రియల్ ఎస్టేట్ భూములు, లే అవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూముల వివరాలను సేకరించాలన్నారు.ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు విలేజ్ మ్యాప్‌లను పరిశీలించడం, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాటిని ధ్రువీకరించుకోవాలన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాలను పక్కాగా తయారు చేసి గ్రామ సభల్లో ప్రచురించాలి. వీటిని గ్రామ సభల్లో చర్చించి వెల్లడించాలి. ఇందులో ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతు పంట వేసినా, వేయకపోయినా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికీ రైతు భరోసా ఇవ్వాల్సి ఉంటుంది. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో పెట్టుబడి సాయం అందించారు. అనర్హులకు ప్రయోజనం అందించకూడదు. అనర్హులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.భూమి లేని నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించాం. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందించాలి. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. రాష్ట్రంలో 'వన్ స్టేట్ - వన్ రేషన్' విధానాన్ని అమలు చేయబోతున్నాం. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలి. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావలసిన ప్రిపరేటరీ పనులను పూర్తి చేసుకోవాలన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్దిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో బహిర్గతం చేయాలి. 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలి.గూడులేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించాం. అందులో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యమివ్వాలి. తొలి విడత నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలి. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హుల జాబితాను ఇంచార్జీ మంత్రికి అందించాలి. ఇంచార్జీ మంత్రి గారి ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. సంక్షేమం, అభివృద్ధిని ప్రభుత్వం రెండు కళ్లుగా భావిస్తుంది. ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు కలెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వం పనితీరుకు కొలమానం. ప్రతిష్టాత్మకంగా చేపట్టే కార్యక్రమాలను కలెక్టర్లే ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉంటుంది. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తోందని ప్రజల్లో నమ్మకం కలిగించాలి. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా వసతి గృహాలను సందర్శించి అక్కడే బస చేయాలన్నారు.ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని గతంలో ఆదేశాలిచ్చాం. కొంతమంది ఇంకా ఆఫీసులకే పరిమితమవుతున్నారు. జనవరి 26 తర్వాత స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తా. నిర్లక్ష్యం వహించిన వారి పట్ల కఠిన చర్యలు తప్పవు" అని అన్నార.ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , శ్రీధర్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గహ, కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , పొన్నం ప్రభాకర్ , ధనసరి సీతక్క , ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి , ప్రభుత్వ సలహాదార్లు కే.కేశవరావు , షబ్బీర్ అలీ , హర్కర వేణుగోపాల్ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా విద్యాధికారి చేఎస్‌జిటియు జిల్లా క్యాలండర్ ఆవిష్కరణ



సత్యమేవ జయతే -సంగారెడ్డి ఎస్ జి టి యు సంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి లివెంకటేశ్వర్లుబి సాయంత్రం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు ముందుగా ఎస్ జి టి యు సంగారెడ్డి జిల్లా శాఖ పక్షాన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ , డీఈవో ను సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు మన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం మరియు జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, రాష్ట్ర నాయకులు అమృత్ , జిల్లా మహిళా అధ్యక్షులు నళిని , జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యూసుఫ్, జిల్లా కార్యదర్శిలు శివకుమార్, స్వరూప , సౌజన్య ,నారాయణ, అధ్యక్షులు డాక్టర్ శివశేఖర్, జహీరాబాద్ అధ్యక్షులు రాథోడ్ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి %ణ% రాజేంద్రప్రసాద్ మొగుడంపల్లి అధ్యక్షులు కిషన్, ఝరాసంఘం ప్రధాన కార్యదర్శి ,ఆర్ పాండు, న్యాల్కల్ ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, అధ్యక్షులు కిష్టయ్య, ఎస్ జి టి యు నాయకులు పాల్గొన్నారు

### చైనా మాంజా అమ్మినా, నిల్వ చేసినా..

### మనుషు లకు, పక్షులకు హానిజరిగితే మూడేళ్ల నుం చి 7 ఏళ్ల జైలు శిక్ష,

### రూ. 10 వేల నుంచి లక్ష జరిమానా.

### టోల్ ఫ్రీ నంబర్లు 040-23231440, 1800 4255 364



సత్యమేవ జయతే -హైదరాబాద్ పతంగులు ఎగురవేయడానికి ఎట్టి పరిస్థితుల్లో చైనామాంజా వాడొద్దని దానిని అమ్మినా నిల్వ చేసినా, రవాణా చేసినా చట్ట ప్రకారం శిక్షలు తప్పవని పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ హెచ్చ. కేంద్ర పర్యావరణ చట్టం (నేష నల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు-2016) ప్రకారం చైనా మాంజా వాడ కాన్ని నిషేధించినట్లు తెలిపారు పండుగ సీజన్లో నిఘా కోసం ప్రత్యే కంగా ఐదు టీమ్లను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. చైనా దారం అమ్మకం గురించిన వివరాలు తెలిస్తే అటవీ శాఖ టోల్ ఫ్రీ నెం 040 - 23231440, 1800 4255 3645 కోరారు. సోమవారం అరణ్యభవన్లో జరిగిన కార్యక్రమంలో చైనీస్ మాంజాపై ప్రజలకి అవగాహన, పక్షుల రక్షణకు సంబంధించి వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఎన్జీవోల సహకారంతో స్కూలు పిల్లలతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నామన్నారు. చైనా మాంజా అమ్మినా, నిలువ చేసినారవాణా చేసినా ఐదేళ్ల జైలు శిక్ష.

## పని ఒత్తిడితో బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణం



సత్యమేవ జయతే -బాచుపల్లి పని ఒత్తిడితో బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణంపని ఒత్తిడిని తాళలేక ఓ బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన బాచుపల్లి పీఎస్ పరిధిలో జరిగింది. ఏపీలోని పిఠాపురంకు చెందిన కోట సత్యలావణ్య (32)కు అదే ప్రాంతానికి చెందిన బత్తుల వీరమోహన్‌తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. బాచుపల్లిలోని ఎంఎన్ రెసిడెన్సీలో ఉంటున్నారు. లావణ్య బాచుపల్లిలోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేస్తుంటారు. కొన్నాళ్లుగా బ్యాంకులో పని ఒత్తిడి ఉన్నట్లు ఆమె బంధుమిత్రుల వద్ద వాయిపోయిందని సమాచారం. ఈ క్రమంలో భవనం పైనుంచి దూకడంతో ఆమె మృతి చెందారు.

## జగ్జత్ సింగ్ కు మద్దతుగా సిపిఎం ప్రదర్శన...




సత్యమేవ జయతే- ఖమ్మం రైతులు పండించిన పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ పంజాబ్ సరిహద్దులో ఖనేరీలో 47 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్ సింగ్ దలైవాల్ కు మద్దతుగా శుక్రవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. సుందరయ్య భవన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రపంచ బ్యాంకు విధానాలు, మరియు కార్పోరేట్ వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానాలు ఫలితంగా భారత్ దేశం వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందటం లేదు అని విమర్శించారు. అంబానీ కోసం, ఆదానీ కోసం బడా ప్రపంచ పారిశ్రామికవేత్తలు కోసం మోడీ 24 గంటలు పని చేస్తున్నారు అని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కాపాడటానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని, ఈ దేశంలో రైతులు ఆత్మహత్య చేసుకోనే విధంగా మోడీ విధానాలు వున్నాయి అని ఆరోపించారు . మూడు రైతు చట్టాలను కార్పొరేట్ సంస్థలు కోసం తెచ్చారని ఇవి అమలు అయితే రైతులు ఆర్థిక పరిస్థితి మరింత దెబ్బ తిని దేశం దివాలా తీయడం ఖాయం అని ఆరోపించారు. దేశంలో వున్న రైతులు బాగుపడాలని నిరవధిక దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్ సింగ్ కు ఏమైనా జరిగితే మోడీ భాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ముక్కోటి ఏకాదశి వైభోగం






## కిటకిటలాడిన వైష్ణవాలయాలు

**స్వామి వార్లను దర్శించున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు**

**మెదక్ జిల్లాలో తెల్లవారుజాము నుంచే ఆలయాలు కిటకిట**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ మాధవానందా సరస్వతి స్వామి**

**సత్యమేవ జయతే: మెదక్** ముక్కోటి ఏకాదశి సందర్భంగా జిల్లాలోని ఆలయాలు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. పవిత్ర పర్వదినం కావడంతో ఆలయాల దర్శనం కోసం భక్తులు వేకువ ఝూము నుంచే ఆలయాల వద్ద క్యూ కట్టారు. ఉత్తర ద్వారా దర్శనం కోసం తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు అభిషేకాలతో ఆలయాల ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ప్రాంగణాలు భక్తి పారవశ్యమయ్యాయి. గోవింద నామస్మరణతో మార్మోగాయి. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో ఆలయ అర్చకులు శ్రీ భాష్యం మధుసూదన్ చార్యులు, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నరేంద్ర చార్యులు ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. శ్రీ మాధవానందా సరస్వతి స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి .**

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ వెంకటేశ్వరాలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డిపాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనను ఘనంగా సన్మానించింది.

**స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్**

ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా కేంద్రంలోని సీతారామచంద్రస్వామి, వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తజన ఆలపించిన గేయాలు..**

భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భజన బృందం ఆలపించిన భజన కీర్తనలు రామనామ స్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్తర ద్వారం తలుపులు తెరవడంతో భక్తులు స్వామివారిని దర్శించుకుని తన్మయత్వానికి లోనయ్యారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సాయంత్రం లక్ష పుష్పార్చన సేవ భజన, సంగీత విభావరి, వేద ఆశీర్వాదం తదితర విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు వనజ, ఆర్కే శ్రీను, ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నవ సమాజ స్థాపన కోసమే ప్రజానాట్యమండలి.... పాట..




## ప్రజానాట్య రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్

**సత్యమేవ జయతే : సంగారెడ్డి బ్యూరో :**సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జనవరి 23,24 తేదీలలో ప్రజా సాంస్కృతిక ఉత్సవాలను మరియు జనవరి 25,నుండి 28 వరకు జరిగే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదంగా నిర్వహించడం కోసం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కేవల్ కిషన్ భవన్ లో ప్రజానాట్యమండలి రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరాలు జనవరి 9, 10, 11 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరాల్లో మాట, పాట,ఆట తో కళాకారులకు ఈ మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ మూడు రోజులపాటు జరిగే ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాలకు ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రచయిత కామ్రేడ్ కాకం ఆంజనేయులు ప్రిన్సిపాల్ గా వహించారు. ఈ సందర్భంగా జరిగిన శిబిరం లో వేముల ఆనంద్ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు మట్టి మనుషులను ప్రజా పోరాటాలకు సిద్ధం చేసి దోపిడీ పీడనపై ప్రజలు తిరుగుబాటు చేసే విధంగా చైతన్యవంతమైన పాత్ర ప్రజానాట్యమండలి పోషిస్తుందన్నారు. దేశంలో దోపిడీ పీడన అంతరాలు లేని నవ సమాజం సోషలిస్టు సమాజ స్థాపన కోసం దేశంలో సిపిఎం పార్టీ చేస్తున్న కృషికి ప్రజానాట్యమండలి ఒక ఆయుధం లాగా ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకుపోయేదాంట్లో ప్రజలకు సోషలిస్ట్ చైతన్యం కల్పించే దాంట్లో ముఖ్యమైన పాత్ర పిఎన్ఎం పోషిస్తుందన్నారు ఈరోజు దేశంలో బూర్జువాకళలు సంస్కృతి దేశ ప్రజలను మూఢనమ్మకాల్లో ఉంచుతూ దోపిడీపై తిరుగుబాటు చేయకుండా ప్రజలను విష సంస్కృతి విరజిమ్ముతో ప్రజలను చైతన్యం కాకుండా అడ్డుకునే ప్రయత్నం నేటి సినిమాలు కానీ టీవీ సీరియల్స్ గాని యాంకర్స్ గాని దోపిడి వర్గాలకు భోజనం చేసే విధంగా వారి పాత్రలు వారి సన్నివేశాలు ఉంటున్నాయని అన్నారు అందుకనే దేశంలో విష సంస్కృతికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి నవ సమాజ నిర్మాణం కోసం జరుగుతున్న ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించే విధంగా ప్రజానాట్యమండలి పాటకు నాయకత్వం వహించే నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం జె వినోద్ కుమార్ , ప్రజానాట్యములు రాష్ట్రం సభ్యులు ముత్యాలు, ప్రభాకర్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నాగభూషణ్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, సభ్యులు రాజు, యేసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** ఈరోజు ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి కుటుంభ సమేతంగా వెళ్ళి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని వైకుంఠ ద్వార దర్శించుకోవడము జరిగింది. శాసనసభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరుతూ...ప్రజలకి ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట జిల్లా నాయకులు సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మాజి శాసనసభ్యులు పరామర్శ



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలం గమ్య నాయక్ తండాకు చెందిన గమ్య నాయక్ గారి భార్య గారు మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, నాయకులు హెమ్లా నాయక్, భూమయ్య, గంగారం, లక్ష్మణ్, మాంజా సార్, నార్య నాయక్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.



**సత్యమేవ జయతే -వికారాబాద్** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి. అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న మర్పల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుని అంత్య క్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా మర్పల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మర్పల్లి గ్రామ ఉపాధ్యక్షులు రమేష్ మిత్ర, మర్పల్లి టౌన్ అధ్యక్షుడు గఫార్, నాయకులు కాజా షరీఫ్, నవీన్ తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, శ్రీకాంత్ రెడ్డి పంపిన 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు

## శ్రీవారిని దర్శించుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్...



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** వైకుంఠ ఏకాదశి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేకువజామున దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్...ఈ నూతన సంవత్సరం రాష్ట్రంలోని ప్రజలు, సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకోవడం జరిగినదని తెలియజేశారు...

## గురుకుల ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు చేసుకోండి



**సత్యమేవ జయతే-గద్వాల్** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకులలో 5 వ తరగతి మరియు 6వ తరగతి నుంచి 9వ తరగతి మిగిలిన సీట్ల కు ప్రవేశ పరీక్ష ను నిర్వహిస్తున్నాం అని వి టి జి సి ఈ టి కన్వీనర్ శ్రీమతి అలుగు వర్షిణి ఐఏఎస్ గారు ఒక ప్రకటన విడుదల చేశారు. కావున తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల గద్వాల్ ప్రిన్సిపాల్ కాశపొగు రాజు గారి ఆదేశాల మేరకు మన ఐజ పట్టణం మరియు మండలంలో అర్హత గల పిల్లల తల్లితండ్రులు తమ పిల్లలను అప్లికేషన్ ను ఫిబ్రవరి ఒకటవ తేదీ లోపు గురుకుల వెబ్ సైట్ లో ఆన్లైన్ దరఖాస్తు చేయగలరు అని గద్వాల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గ్రంథపాలకుడు వి. ప్రేమ్ కుమార్ తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ ఫిబ్రవరి 23 న ఉంటుంది,ఎంపిక అయినా విద్యార్థులకి నాణ్యమైన ఉచితం విద్య, భోజన వసతి,దుస్తులు మరియు ఆంగ్ల విద్య అందిస్తామని అయన అన్నారు.

## ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటుసారా10 లీటర్లు, 10 ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు.



**సత్యమేవ జయతే -సిద్దిపేట్** నిందితుడు గుగులోత్ శ్రీను తండ్రి వెన్ననాయక్, వయస్సు 30 సంవత్సరాలు, మల్ చెరువు తాండ గ్రామం మండలం అక్కన్నపేట అతను తన యొక్క మోటార్ సైకిల్ నెంబర్ %ూా 36వీ%-8298 గల దానిలో ప్రభుత్వం నిషేధించిన గుడుంబా, నాటు సారా తీసుకొని సిద్దిపేట వైపు వస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది గట్ల మల్యాల గ్రామ శివారులో పై నిందితుని వాహనము ఆపి తనిఖీ చేయగా 10 ప్యాకెట్ల నాటుసారా గుడుంబా 10 లీటర్లు స్వాధీనం చేసుకొని నిందితున్ని వాహనాన్ని రాజగోపాలపేట పోలీసులకు అప్పగించినారు.రాజగోపాలపేట పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూజిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, బెల్ట్ షాపులు నడిపిన, గుడుంబా నాటు సారా ఎవరన్నా తయారుచేసిన కలిగి ఉన్న చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు జరుగుతుందని తెలిపారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన బెల్ట్ షాపులు నడిపిన, గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## సంక్రాంతి పండుగ సెలవులకు వెళ్లే వారు దిగువ తెలిపిన పోలీసుల సూచనలు పాటించవలెను-జిల్లా ఎస్పీ డి. జానకి



**సత్యమేవ జయతే-మహబూబ్ నగర్**

1. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలి.
2 ఊరెళ్తున్నామన్నా విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయొద్దు.
3. డోర్స్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడండి.
4. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండి.
5. ఇంటికి సి.సి కెమెరాలు వున్నవారు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటు ఉండండి.
6. అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్ వారికి తెలియజేయవలెను.
7. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ గుర్తించుకొని, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. అందుకని కొత్తవారి పై నిఘా ఏర్పాటు చేయవలెను.
8. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి.
9. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది.
10. ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు "అపరిచితులు" సమాచారం పేరుతో

## ప్రాథమిక పాఠశాలలో కైట్ పెస్టివల్



**సత్యమేవజయతే నారాయణఖేడ్** మనూర్ మండలం శెల్గిరా ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఖైట్ పెస్టివల్( పతంగుల పండుగ)ను ఘనంగా నిర్వహించడము జరిగింది.ఈవేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక బృందము,విద్యార్థులు పాల్గొన్నారు.

## కరస్ గుత్తిలో పికెఆర్ క్రికెట్ టోర్నమెంట్



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**సంక్రాంత్రి సందర్భంగా నాగలిగిద్ద మండలం కరస్ గుత్తి గ్రామంలో పీకేఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. కావున నారాయణఖేడ్ నియోజకవర్గం మరియు కర్ణాటక సరిహద్దు గల గ్రామాలు పాల్గొనగలరని క్రికెట్ టోర్నమెంట్ యొక్క డ్రా 11వ తేదీ రోజు ప్రారంభం 12 వ తేదీ రోజున ఉంటుందని ఎంట్రీ ఫీజు 1111 రూపాయలు కలదు.ప్రథమ బహుమతి 21000 ,ద్వితీయ బహుమతి 11000 రూపాయలతో టోఫి అందిస్తామని నిర్వాహకులు నాగల్ గిద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పటేల్ తెలిపారు.దీనికి అధిక సంఖ్యలో పాల్గొని 25వ సంవత్సరం ముగింపు ఘనంగా నిర్వహించాలని గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ తెలంగాణ మరియు కర్ణాటక సరిహద్దు గల ప్రాంతము కావున అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ గా పేర్కొంటారని తెలిపారు పాల్గోనదలచిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ల సంతోష్ ముల్గే 6304571184 సునీల్ పాటిల్ 9000 748148 రవి రాథోడ్ 9701882620 అనిల్ ముల్గే 95507575 అంబాసిడర్ 8 9 7 8 676717 నంబర్లకు సంప్రదించగలరు.

## ఇద్రా ఇమ్దాదుల్ ఉలుమ్ ట్రస్టు ఆధ్వర్యాన అధ్యాత్మిక మహాసభ




**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలము జుజాల్ పూర్ గ్రామంలోని ఇద్రా ఇమ్దాదుల్ ఉలుమ్ ట్రస్టు ఆధ్వర్యాన 12 జనవరి 2025 ఆదివారం నాడు ఉదయం 9గంటలకు ఉన్వాన్ ఖురాన్ కా పైగామ్ ఉమ్మతే ముస్లిమా కె నామ్ అను అధ్యాత్మిక మహాసభను నిర్వహించడము జరుగుతుంది అని నిర్వాహకులు తెల్పడము జరిగింది.అలాగే మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడము జరిగింది.ఈ అధ్యాత్మిక సభకు అధిక సంఖ్యలో హాజరు కాగలరు.

## వివేకానంద యువజన వారోత్సవాల్లో భాగంగా కబడ్డీ వాలీబాల్ క్రీడా పోటీల ప్రారంభం....

### సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి....




**సత్యమేవ జయతే గుమ్మడిదల** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి శుక్రవారం ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు ఎస్పీ సంజీవ రావు, నియోజవర్గ స్థాయి నాయకులు, అధికారులు, ట్రస్ట్ సభ్యులు, యువజన సంఘాల నాయకులు క్రీడా జెండాను ఆవిష్కరించి అడిషనల్ ఎస్పీ సంజీవరావు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ పోటీలో 36 కబడ్డీ టీములు 30 వాలీబాల్ టీమ్ లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు క్రీడాకారులకు భోజన వసతులు ఉండడానికి అకామిడేషన్ వసతులు కల్పించామన్నారు పోటీలో గెలుపొంద విజేతలకు మొదటి నగదు 50వేలు ద్వితీయ బహుమతి 30వేలు తృతీయ బహుమతి 15వేల బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు శాంతియుతమైన వాతావరణంలో పోటీలను నిర్వహించుకోవడానికి క్రీడాకారులు సహకరించాలని కోరారు కార్యక్రమంలో పటాన్చెరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, తహసిల్దార్ గంగాభవాని, ఎస్ఐ మహేశ్వరరెడ్డి, ఎంపీడీఓ ఉమాదేవి, ట్రస్టు వైస్ చైర్మెన్ చిమ్ముల నరేందర్ రెడ్డి, ముఖ్య సభ్యులు చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, చిమ్ముల దేవేందర్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, యువజన సంఘాల నాయకులు వెంకటేశం గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నాయకోటి రాజేష్, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ట్రస్టు సభ్యులు క్రీడాకారుడు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





## తెలుగు రాష్ట్రాల్లో వైకుంఠ ఏకాదశి సందడి.. ఆలయాలకు పోటెత్తిన భక్తజనం



**సత్యమేవ జయతే -తెలంగాణ/ఆంధ్ర ప్రదేశ్** తెలుగు రాష్ట్రాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువ జామునే ఉత్తర ద్వారదర్శనం కోసం భక్తులు బారులుతీరారు. ప్రత్యేక పూజలు, హారతుల అనంతరం స్వామివారు భక్తులను కటాక్షించారు. మహావిష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. భక్తులు వైష్ణవాలయాలకు తరలివస్తున్నారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో రద్దీ పెరిగింది. మరికాసేపట్లో వైకుంఠ ద్వారదర్శనానికి టోకెన్ తీసుకున్న భక్తులను అనుమతిస్తారు. పదిరోజులపాటు సాగే వైకుంఠద్వార దర్శనాల కోసం వేలాదిగా వస్తున్న భక్తులతతో తిరుమల కొండం కిక్కిరిసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల కొండలు గోవింద నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మలయప్ప స్వామి స్వర్ణరథంపై దర్శనమిస్తారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా అన్ని ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాభయ్యాయి. ప్రసిద్ధ వైష్ణవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు దేవాలయాలకు క్యూ కట్టారు. శ్రీమన్నారాయణుడిని దర్శించుకునేందుకు వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఉత్తర ద్వారం నుంచి శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనమిస్తున్నారు. మరోవైపు గోదావరి నదిలో శ్రీ సీతారామ చంద్రుల వారు, లక్ష్మణుడు, హనుమంతుడి సమేతంగా హంసవాహనంలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు రాములవారిని దర్శించుకున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత






### బి: పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్




**సత్యమేవ జయతే న్యూస్ పుల్కల్** నిన్న అనగా 9 జనవరి 2025 అర్ధరాత్రి సమయంలో ఒక %ణజవీ% నెంబరు %ూా 28 ుజు% 1685 గల వాహనం మరియు ఒక మహేంద్ర నెంబరు %ూ 15 ఖణ% 0984 గల వాహనంలో సుమారుగా 50 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యాన్ని తాడ్దాన్ పల్లి గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రాగా నేను మరియు నా యొక్క టీం వెంటనే వెళ్లి తనిఖీ చేయగా రెండు వాహనాలలో కూడా బియ్యం దొరికినవి వాటిని చెక్ చెయ్యగా వాహనంలో ఉన్న బియ్యం పిడిఎఫ్ రైస్ అని నిర్ధారించడం జరిగింది ఈ విషయంపై పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనంయొక్క డ్రైవర్లు మరియు పిడిఎఫ్ బియ్యం తరలిస్తున్న ఓనరుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతున్నది.

2. 2 జనవరి 2025 నాడు రాత్రి పదిన్నర సమయంలో పుల్కల్ మండలం కోడూరు గ్రామానికి చెందిన రాజు మరియు మల్లేష్ ఇద్దరు స్నేహితులు గొడవ చేసుకోవడం జరిగింది.మల్లేష్ తనకు తెలిసిన వాళ్ళ దగ్గర 20,000 హ్యాండ్ లోన్ తీసుకోవడానికి రాజుని షూరిటీ పెట్టమని అడగగా రాజు షూరిటీ ఇవ్వలేనందున కోపోద్రేకుడు అయిన మల్లేష్ రాజుని చంపాలన ఉద్దేశంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో రాజు గొంతు పైన కోయడం జరిగింది ఈ విషయంపై రాజు అడ్డుపడగా తన చెయ్యి కూడా కోయడం జరిగింది. పై విషయంపై కేసు నమోదు చేసి నేడు అనగా 10 జనవరి 2025 నాడు మల్లేష్ ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి మండల నర్సపూర్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు.





**సత్యమేవ జయతే న్యూస్ /నర్సాపూర్** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు ముందస్తు పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు చేసి,కోలాటం ఆడి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పాలు పొంగించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ అభినందనలు మరియు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పంటలు ఇంటికి వచ్చిన వేల జరుపుకునే ఈ పండుగ సంద ర్భంగా ప్రజలందరి పొట్టలు నిండేలా ప్రతి సంవత్సరం సమృద్ధిగా పంటలు పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం మరియు ఉపాధ్యాయులు మల్లయ్య ,శ్రీనివాసరావు, శేఖర్, శివశంకర్ , శ్రీనివాస్, ఉపేందర్,హైదర్ హుస్సేన్, షరీఫ్, భవాని,మంజుల,సునీత,అఫ్రిన్ ఫాతిమా, గోపాల్ గార్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవ వేడుకలు









## ఘనంగా మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవ వేడుకలు

- క్యాంప్ కార్యాలయంలో కేక్ కేట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

- రాష్ట్రంలో గుర్తింపు ఉన్న నాయకుడు మైనంపల్లి హన్మంతరావు

- మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్



**సత్యమేవ జయతే:మెదక్** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవాని పురస్కరించుకోని శుక్రవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి హన్మంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో గుర్తింపు కల్గిన నాయకుడు మైనంపల్లి హన్మంతరావు అని ఆయన అన్నారు. అనంతరం చర్చిలో హన్మంతరావు పేరు మీద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పట్టణంలోని కోదండ రామాలయ దేవాలయంలో మైనంపల్లి హన్మంతరావు పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెదక్ పిట్లంబేస్ లోని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మెదక్ పట్టణ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాయర లింగం, అవారి శేఖర్, కొర్వి రాములు, షమి, ప్రవీణ్ గౌడ్, రాగి అశోక్, నిఖిల్, దుర్గప్రసాద్, మేడి మధుసూదన్, వసంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మంగ రమేశ్ గౌడ్, గోదల జ్యోతి క్రిష్ణ, బెస్త పవన్, స్వరూప, హరిత, భూపతి యాదవ్, మందుగుల గంగాధర్, చంద్రబోస్, అహ్మద్, ఉమర్, శివరామక్రిష్ణ, మహ్మద్ సూఫి, డిజె రితీష్, లల్లూ, గూడూరి శంకర్, లింగోజి, శేఖర్, పోచేందర్, గాడి రమేశ్, మైసన్, సాదిక్, అమీర్, మహ్మద్ అన్వర్, ఫసి, ముజాంబిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రంగవల్లిక మరియు పతంగుల పండుగ



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ముందస్తుగా రంగవల్లిక మరియు గాలి పటాల పండుగను ఘనంగా నిర్వహించడము జరిగింది. విద్యార్థులు ఒక్కరికంటె ఒక్కరు ధీటుగా ముగ్గులను వేసి రంగులతో చక్కగా అలంకరణ చేసారు అలాగే పతంగులను సైతం పోటాపోటిగా ఎగర వేయడము జరిగింది. ఈవేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే మెదక్ మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు



**సత్యమేవ జయతే- మెదక్** మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు ఏడుపాయల దుర్గాభవాని ఆలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పూజలు నిర్వహించి తదుపరి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెదక్ మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పనితీరును ఆన్లైన్లో క్యూ ఆర్ ,కోడ్ స్కాన్ ద్వారా తెలియజేయండి.

## -జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




**సత్యమేవ జయతే- సంగారెడ్డి** తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ గురువారం నాడు డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, పనితీరు, అవలంబిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలపై ప్రజా అభిప్రాయ సేకరణకు గాను క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరించినట్లు జిల్లా ఎస్పీ రూపేష్ వివరించారు.గతంలో పోలీస్ శాఖ, పనితీరు, అవలంబిస్తున్న సేవలపై ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కాల్స్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని సేకరించేవారు, కానీ ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి నేరుగా పోలీసుల వ్యవహార శైలి ఎఫ్.ఐ.ఆర్ నమోదు, ఈ చాలన్, మీ సేవ అప్లికేషన్స్ పాస్పోర్ట్ వంటి తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని తెలియజేయడానికి గానుకోడు అందుబాటులో ఉంటుందని, స్వేచ్ఛగా ఈ క్యూఆర్ కోడ్ ద్వారా మీ అభిప్రాయాన్ని తెలియపరచవలసిందిగా జిల్లా ఎస్పీ కోరారు. మీ అభిప్రాయాలకు విలువనిచ్చి మరిన్ని ఉత్తమ సేవలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు.

## డోవూర్ ప్రాథమిక పాఠశాలలో రంగవల్లిక పండుగ





**సత్యమేవజయతే నారాయణఖేడ్**మనూర్ మండలం డోవూర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రంగవల్లిక పండుగను ఘనంగా నిర్వహించడము జరిగింది. విద్యార్థులు పోటాపోటీగా ముగ్గులను వేసి రంగులతో చక్కగా అలంకరణ చేసారు.ఈవేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసుధన్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు సర్దార్,విఠల్ రెడ్డి,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


# ఆధార్ ఉంటే చాలు.. రూ.50 వేల వరకు రుణం తీసుకోవచ్చు.. ఎలాగో తెలుసా?







కేంద్ర ప్రభుత్వం రకరకాల పథకాలను ప్రవేశపెడుతోంది. ఆధార్ కార్డు ద్వారా రుణాలు తీసుకోవచ్చనే విషయం మీకు తెలుసా..? చిన్న వ్యాపారులకు సైతం ఆర్థికంగా ఎదిగేందుకు పథకాలను రూపొందిస్తోంది. ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి.. ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా చిన్న, సూక్ష్మ వ్యాపారుల కోసం వివిధ పథకాలను ప్రవేశపెడుతోంది. కార్మికుల ఆర్థిక అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతోంది. అందులో ప్రధాన మంత్రి స్వనిధి యోజన ఒకటి. చిన్న, సూక్ష్మ పరిశ్రమల కార్మికులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

ఈ పథకాన్ని 2020లో తీసుకొచ్చారు. కరోనా మహమ్మారి సమయంలో చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆ విధంగా వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రధాన మంత్రి స్వానిధి యోజన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకంలో ఆధార్ కార్డు ద్వారా రూ.50,000 వరకు రుణాలు పొందవచ్చు. ముందుగా వ్యాపారులకు రూ.10వేలు రుణం ఇస్తారు. వారు సరిగ్గా రుణం చెల్లిస్తే వచ్చేసారి రూ.20,000 పొందవచ్చు. ఈ విధంగా వ్యాపారులు రూ.50,000 వరకు రుణాలు పొందవచ్చు. రుణాన్ని వాయిదాల వారీగా చెల్లించాల్సి ఉంటుంది.

%కస్టమర్ల విషయంలో బ్యాంకులకు షాకిచ్చిన ఆర్బీఐ.. రోజుకు రూ.100! అంటే, రుణాన్ని 12 నెలల్లోపు తిరిగి చెల్లించాలి. పథకం కింద రుణం పొందడానికి వ్యాపారులు ఆధార్ కార్డును ఉపయోగించి ప్రభుత్వ బ్యాంకులకు దరఖాస్తు చేసుకోవచ్చు. దీని తర్వాత, మీ లోన్ మొత్తం నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు.మీరు ప్రధాన్ మంత్రి స్వానిధి యోజన వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారమ్‌ను పూరించాలి. మీ ఆధార్ నంబర్‌ను మీ మొబైల్ నంబర్‌తో లింక్ చేయాలి. దరఖాస్తు చేసేటప్పుడు ధృవీకరణ ఉంటుంది. మీ మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో లింక్ చేయాలి. అలాగే, రుణగ్రహీతలు పట్టణ స్థానిక సంస్థల నుండి లేఖను పొందాలి. ఈ పథకం కింద కేవలం నాలుగు కేటగిరీల వ్యాపారులు మాత్రమే రుణానికి అర్హులు. ప్రధాన్ మంత్రి స్వానిధి యోజన పథకం కింద రుణం పొందాలనుకునే వారు ఆన్‌లైన్‌లో లేదా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు , కో-ఆపరేటివ్ బ్యాంకులకు వడ్డీ రేట్లు ప్రస్తుత ధరల ప్రకారం ఉంటాయి.

## వ్యాపారం

# ఇన్వెస్ట్‌మెంట్‌లో లిక్విడిటీ అంటే ఏంటి? ప్రయోజనాలు ఏంటి?




పెట్టుబడిలో లిక్విడిటీ ఒక ముఖ్యమైన అంశం. పెట్టుబడి కోణం నుండి లిక్విడిటీ ఎందుకు ముఖ్యమైనది? ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లో లిక్విడిటీ ఎలా ఉంది? మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేటప్పుడు పరిగణించవలసిన ముఖ్యమైన అంశాలలో లిక్విడిటీ ఒకటి. దీనికి సంబంధించిన సమాచారం తెలుసుకుందాం..

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేటప్పుడు పరిగణించవలసిన ముఖ్యమైన అంశాలలో లిక్విడిటీ ఒకటి. పెట్టుబడి కోణం నుండి లిక్విడిటీ ఎందుకు ముఖ్యమైనది? ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లో లిక్విడిటీ ఎలా ఉంటుంది? దీనికి సంబంధించిన సమాచారం త ఎలుసుకుందాం. పెట్టుబడిలో లిక్విడిటీ ఎంత ముఖ్యమైనది? లిక్విడిటీ ఉన్న పెట్టుబడి ఎంపికలు మాత్రమే మంచివిగా పరిగణించబడతాయి. మీరు ఏదైనా ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టినట్లయితే, మీరు అవసరమైనప్పుడు ఆ డబ్బును ఉపయోగించగలరా? పెట్టుబడి పెట్టే ముందు ఈ పాయింట్‌ని చెక్ చేయండి. సరళంగా చెప్పాలంటే, మీకు కావలసినప్పుడు డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. బ్యాంకు ఖాతాలోని డబ్బుకు చాలా లిక్విడిటీ ఉంటుంది. అంటే మీకు అవసరమైనప్పుడు ఖాతా నుండి డబ్బు తీసుకోవచ్చు. పెట్టుబడిలో లిక్విడిటీ అంటే మీరు ఏ సమస్య లేకుండా ఎప్పుడైనా పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడిని ఎప్పుడైనా వెనక్కి తీసుకోవచ్చు.

అటువంటి లిక్విడిటీతో పెట్టుబడికి మంచి ఉదాహరణ ఇటిఎఫ్. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ అనేది మ్యూచువల్ ఫండ్ కేటగిరి. ఇది స్టాక్ మార్కెట్‌లోని ఏదైనా ఇండెక్స్ లేదా సెక్టార్‌ని ట్రాక్ చేస్తుంది. స్టాక్‌ల మాదిరిగానే, మీరు స్టాక్ ఎక్స్ఛేంజీలలో మార్కెట్ సమయాల్లో ఇటిఎఫ్‌లను ట్రేడ్ చేయవచ్చు.మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడానికి మీకు డీమ్యాట్ ఖాతా అవసరం లేదు. అయితే ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టాలంటే డీమ్యాట్ ఖాతా ఉండాలి. డీమ్యాట్, ట్రేడింగ్ ఖాతా ఉంటే ఈటీఎఫ్‌లో పెట్టుబడి సాధ్యమవుతుంది.

# 16 ఏళ్ల కోహ్లీ 'కల' నెరవేరేనా.. లక్ కలిసి వస్తే ఛాంపియన్స్ ట్రోఫీలో తగ్గేదేలే



విరాట్ కోహ్లీ తన 16 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన రికార్డులు సృష్టించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంతవరకూ ఒక్క పని చేయలేకపోయాడు. ఓసారి కేవలం నాలుగు పరుగుల తేడాతో విరాట్ కల చెదిరిపోయింది. మరి ఈసారైనా ఈ కలను నెరవేర్చుకుంటాడో లేదో చూడాలి. భారత క్రికెట్ సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ తన 16 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన రికార్డులు సృష్టించాడు. ఒకటిన్నర దశాబ్దం పాటు తన కెరీర్‌లో క్రికెట్ మైదానంలో వరుస రికార్డులు సృష్టించాడు. అయితే తన కెరీర్‌లో ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్కసారి కూడా సెంచరీ చేయలేకపోయాడు. ఈ ఐసీసీ టోర్నీలో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు 13 మ్యాచ్‌లు ఆడి 12 ఇన్నింగ్స్‌ల్లో 529 పరుగులు చేశాడు. ఈ సమయంలో, భారత లెజెండ్ బ్యాట్ నుండి 5 హాఫ్ సెంచరీలు వచ్చాయి. కానీ ఒక్క సెంచరీ కూడా చేయలేకపోయాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది, మరి 16 ఏళ్ల కరువును కోహ్లీ అంతం చేయగలడా లేదా క్రికెట్ పుస్తకంలో ఈ రికార్డును కూడా చేర్చగలడా అనేది చూడాలి.

విరాట్ కోహ్లీ ఒకప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీకి చాలా దగ్గరగా వచ్చాడు. అతను సెంచరీకి కేవలం నాలుగు పరుగుల దూరంలో ఉండగా అజేయంగా వెనుదిరిగాడు. 2017లో భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసింది. దీంతో భారత్ 41వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని ఛేదించింది. రోహిత్ శర్మ 123 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడాడు.

కాగా, విరాట్ 78 బంతుల్లో 96 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీ సాధించాలన్న అతని కల కేవలం నాలుగు పరుగుల తేడాతో చెదిరిపోయింది.ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌పై విరాట్ కోహ్లీ అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. త్వరలో ప్రారంభం కానున్న ఈ టోర్నీలో మరోసారి విరాట్‌కు బంగ్లాదేశ్ జట్టే మరోసారి స్వాగతం పలకనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో జరుగుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న టీమిండియా తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. ఆ తర్వాత భారత జట్టు మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్ పాకిస్తాన్, దుబాయ్‌లో జరుగుతుంది. భారతదేశం అన్ని మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి.

## క్రీడలు

# అతడి వల్లే యువరాజ్ కెరీర్‌కి తెరపడింది: రాబిన్ ఊతప్ప




యువరాజ్ సింగ్, క్యాన్సర్‌ను జయించి జట్టులోకి తిరిగి రావడంలో మినహాయింపులు పొందలేదని రాబిన్ ఉతప్ప వెల్లడించాడు. విరాట్ కోహ్లీ నాయకత్వంలో కఠిన నిబంధనలు అతని కెరీర్‌ను తగ్గించాయని ఊతప్ప విమర్శించాడు. 2011 ప్రపంచ కప్ విజేత అయిన యువీ జట్టు కోసం చాలా గొప్ప సేవలు అందించినా, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతనికి తుది వీడ్కోలు పలకాల్సి వచ్చింది. కోహ్లీ శైలి గురించి ఊతప్ప చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప, యువరాజ్ సింగ్ కెరీర్ పై సంచలన విషయాలను బయటపెట్టాడు. 43 ఏళ్ల యువరాజ్ 2019లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు, కానీ అతని కెరీర్ ముగిసే ముందే అతను చేసిన పోరాటం ఒక కథగా నిలిచిపోయింది. క్యాన్సర్‌ను జయించి, జట్టులోకి తిరిగి రావడానికి చేసిన ప్రయత్నాల్లో, అతను విరాట్ కోహ్లీ నాయకత్వంలో దృఢమైన నిబంధనలకు ఎదురయ్యాడు.యువీ అనేక సందర్భాల్లో టీమిండియాకు విజయాలను అందించిన లెజెండ్. 2011 ప్రపంచ కప్ విజయంలో అతని పాత్ర అపూర్వం. కానీ క్యాన్సర్ వైద్యానికి అనంతరం, అతని ఫిట్‌నెస్‌కు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు, అతనికి మినహాయింపులు ఇవ్వాలని అభిమానులు భావించారు. ఊతప్ప చెప్పిన ప్రకారం, యువీ కొన్ని ఫిట్‌నెస్ రాయితీలను అభ్యర్థించినప్పటికీ, టీమ్ మేనేజ్‌మెంట్ ఆ అభ్యర్థనను తిరస్కరించింది.విరాట్ కోహ్లీ తన నాయకత్వంలో 'నా దారి రహదారి' అన్నట్టు వ్యవహరించాడని, టీమ్ నియమాల విషయంలో అతను కఠినంగా ఉన్నాడని ఊతప్ప పేర్కొన్నాడు. ఈ క్రమంలోనే, యువీ 2017 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత జట్టుకు వీడ్కోలు చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది.కోహ్లీ నాయకత్వ శైలి, యువీకి అతను కల్పించిన మినహాయింపులు లేవని ఊతప్ప విమర్శించారు. "అతను కేవలం ఒక ఆటగాడే కాదు, ప్రపంచ కప్‌లను గెలిపించిన లెజెండ్. అతను క్యాన్సర్‌ను జయించి తిరిగి రావడానికి చేసిన ప్రయత్నానికి అభినందనలు దక్కాలి" అని ఉతప్ప వ్యాఖ్యానించాడు.

# అబద్ధం




బహుశా ఇప్పుడు అబద్ధం అర్థం మార్చేసుకుంది
ఎవరూ తమ పిల్లలకు హరిశ్చంద్ర పేరు పెట్టడంలేదు
ఒకప్పుడు కనీసం కనబడేదైనా నిజమనిపించేది
మాటలు, చేతలు, దృశ్యాలు
అన్నింటినీ అబద్ధం కమ్మేసింది
వాడో వాగ్దానాన్ని గాల్లో విసురుతాడు
అది గాల్లో ఉండగానే వెనక్కి లాక్కొని వాడే మింగుతాడు
వీడో నిర్మాణాన్నీ కళ్ళముందు రూపుగడతాడు
కలలే కదా!
ధ్వంసమవ్వడానికి సమయమవసరం లేదు
మనుషుల మధ్య
బంధాలవ్వాల్సిన మాటలు
బాధ్యతలవ్వాల్సిన మాటలు
నమ్మకాలవ్వాల్సిన మాటలు
పలచబడి తేలిపోతున్నాయి
మాట బయటకు రాకుండానే
అక్షరాలు కత్తెర్లకు బలవుతున్నాయి
పదాలు అర్థాలను వలిచేసుకొని
విపరీతార్థాల నగత్వంతో ఊరేగుతున్నాయి
మాటకు పూసిన పైపూత
క్షణాల్లో కరిగిపోయినా
నిజం చెప్పులేసుకోవడం
ఓ జీవితకాలం ఆలస్యమవుతోంది
ముక్కలు ముక్కలుగా అతుకులేసుకున్న దృశ్యాలు
నిజాలమీద నిప్పులు పోసి
చలికాసుకుంటున్నాయి
మేకప్పుల కప్పులతో మూసుకుపోయిన శరీరాలు
ఎవరికీ తమ లోపలి దేహాల్ని చూపడంలేదు
నిజం నీడల్లో సేదదీరాల్సిన నువ్వు
అబద్ధపు గాడ్పులే వాసంత సమీరాలనుకోవడమే
అతి పెద్ద విషాదం
ఎవరినైనా నమ్మించడం పెద్ద విషయమేమీ కాదు
కొనసాగించడమే అత్యంత క్లిష్టతరం
ఒక్కసారి నమ్మకం కోల్పోయాక
కట్టుకున్న అబద్ధపు మేడలన్నీ కుప్పకులాల్సిందే !

# గాలి వాన



ఎన్నో కన్నీళ్లు, ఎంతో శ్రమ
ఎరువుగా వేసి పెంచుకున్న కుసుమం
ఒక్క లీకు పురుగుతో
పూయకుండానే నేల రాలింది
పరిమళం మట్టిపొరల్లో బొందపెట్టబడింది
చుట్టూ చెదపురుగులే చేరిపోయి
వ్యవస్థ కాండాన్ని కసిదీరా పీల్చేస్తుంటే
కలలు గిడసబారక ఏం జేస్తాయి?
ప్రతిదీ డబ్బుతోనే కొనగలమనే
అహంకారం వాడిదైతే
ప్రతిదీ అమ్మకానికే పెట్టగలం
అన్న అమాయకత్వం
ఆత్మాభిమానంలేని గొర్రెలదైతే
గెలుపులన్నీ ప్రాణపసలేని
తోలు తిత్తులుగాను
పరీక్షలన్నీ జీవితాల్ని తలకిందులు చేసే
చిత్తు కాగితాల్లానూ మిగిలిపోతాయి
మనుషులెప్పుడో మాయమైపోయి
నోట్ల కట్టల కిందపడి
మరణిస్తున్న నీతి సూత్రాలు
దారప్పోగుల్లా తెగిపోతున్న భవిష్యత్తు కలలు
కొనీ కొనీ వాడు కొండంత
పెరిగిపోతూనే వుంటాడు
అమ్ముకునీ అమ్ముకునీ
నీ ఒంట్లో అవయవాలు కూడా
మిగలని బేరానికి బలై
నువ్వే భూస్థాపితమైపోతావు
ప్రతిదీ అమ్మకపు సరుకైనచోట
జీవితాశల పున్నాగ పూలూ
లీకుల ఈదురుగాలికి
నేలరాలిపోతుంటాయి
ప్రతిదీ కొనగలమనే
ధీమా పరుచుకున్నచోట
మన వ్యక్తిత్వాలతో పాటు
మన ఒంట్లోని అవయవాలు కూడా
అంగడి సరుకులై
మన బతుకులే నిత్యం
ఓడిపోతూ వుంటాయి
అయినా, ఆఖరి ఆశల పూలనూ
నిలువరించగలిగే
ఇంకా కొన్ని పిడికిళ్లు
గాలిలోకి లేచే వున్నాయి
వందగొర్లను తిన్న రాబందు కూడా
క్షణాల్లో రాలిపోయే గాలివానొకటి
రూపుకడుతూనే వుంది

# ప్రపంచ రంగస్థలం









%నాటకం సార్వజనీనం, సర్వకాలీనం. ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన కళల్లో నాటక కళ ఒకటి. ఒక దేశం ప్రేరణా, ప్రమేయం లేకుండా ఈ నాటక కళ వివిధ దేశాల్లో విడివిడిగా ఎదిగింది. దాదాపుగా ఒకే కాలంలో పాశ్చాత్య దేశాల్లోనూ, మనదేశంలోనూ నాటక ప్రక్రియ మొదలయ్యింది. కాలాన్ని బట్టీ, ప్రదేశాన్ని బట్టీ, సంస్కృతిని బట్టీ నాటకం రూపం మారుతుందేగానీ అంతర్లీనంగా దాని మూల సూత్రం మాత్రం అందరికీ ఒక్కటే ఉంటుంది. అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియగా విలసిల్లుతుంది. ప్రస్తుతమున్న నాటకం కాలక్రమేణా రూపం మార్చుకుంటా విశ్వజనీనమైంది. దాని గుర్తుగానే ప్రపంచ రంగస్థల దినోత్సవం పుట్టింది. ఈ వేడుకలలో భాగంగా అన్ని దేశాల్లో జరుగుతున్న నాటకాలు, ప్రదర్శనలు ప్రక్రియల ప్రమాణాలపై పరిశీలనలు జరుపుకుంటారు. సీనియర్ రచయితలు నటులకు, నటీమణులకు సత్కారాలు చేస్తారు.

క్రీ.పూ. ఆరో శతాబ్దానికి ముందే ఈజిప్టులో ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవని తెలుస్తుంది. క్రీ.పూ.900–800లో రాసిన గ్రీకు నాటకాలలో హొమర్ రాసిన ఇలియడ్, ఒడెస్సీ గ్రీకుల మహా గ్రంథాలు, కావ్యాలు ఆధారంగా తీసుకున్నవే అంటారు. గ్రీకు నాటకం పుట్టిందీ, వికసించిందీ ఏథెన్స్‌లోనే. ఇక ఈజిప్టులోని ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవి. వాటిని అబిడోఇస్ పేషన్ ప్లేస్ అని అన్నారు. ఈజిప్టు ప్రజల ఆరాధ్యుడిగా, జనన మరణాలకు అధిపతిగా ఒరిసిస్‌ను భావించేవారు. పేషన్ నాటకాలు ఈ ఒరిసిస్ గౌరవార్థం జరిగే ఉత్సవాలలో ప్రదర్శించేవారు.

**గ్రీకులే ఆద్యులు..**

క్రమంగా గ్రీకులు దేవుళ్ళకు, దేవతలకు మానవరూపం కల్పించుకొనేవారు. వారి చుట్టూ ఎన్నోకథలల్లి అనేకపేర్లతో వారు ఉత్సవాలను, క్రతువులను నిర్వహిస్తుండేవారు. ఆయా క్రతువుల్లో మేక చర్మాన్ని ధరించి, చిందులు వేస్తూ స్తుతి గీతాలను గానం చేస్తూ కథలను వినిపించే వారు. ప్రత్యేకత ఏమంటే..

**అవన్నీ విషాదాంత కథలే..**

నాటక విమర్శకుడు శ్రీనివాస చక్రవర్తి వీటిని భజన బృందాలు అనీ, వారిని కోరస్ అని పిలిచేవారని అన్నారు. ఈ బృందం గానం చేసే గీతాలను డిథిరాంట్స్ అనేవారు. ఈ బృంద నాయకుడు కొరిఫెకస్. ఇతడు మన నాటకాలలో సూత్రధారుడు వంటివాడు. క్రమేణా ఎస్కిలస్, సోఫోక్లిస్, యూరిపిడిస్ అనే ముగ్గురు గ్రీకు విషాదాంత నాటక రచయితలుగా పేరొందారు. ఎస్కిలస్ ఎనభై నాటకాలు రాసినా ప్రస్తుతం ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయట. సోఫోక్లిస్ వందకు పైగా నాటకాలు రాశాడన్నారు. కానీ ఈయనవి కూడా ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయి. నాటక పోటీల్లో సోఫోక్లిస్ ఎస్కిలస్‌ను ఓడించాడు. ఈ పోటీల్లో 18 సార్లు గెలుపొందాడు. సోఫోక్లిస్ వారసుడిగా యురిపిడస్‌ను చెప్తారు. అయినా ప్రవృత్తిరీత్యా సోఫోక్లిస్‌కి పూర్తిగా విరుద్ధ స్వభావం కలవాడు. యురిపిడస్ 92 నాటకాలు రచించగా నాటకపోటీల్లో ఐదుసార్లు బహుమతులు గెలుచుకున్నాడు. ఈ రకంగా గ్రీకులో పుట్టిన నాటకం అన్ని దేశాలలోనూ వ్యాపించి, శాఖోపశాఖలుగా విస్తరిల్లి మానవ జీవితాలలో ఒక భాగంగా రూపు దిద్దుకుంది.

**రోమన్‌లో వినోద క్రీడగా..**

రోమ్ గ్రీసు దేశాన్ని జయించి, పరిపాలన హస్తగతం చేసుకోవటంతో గ్రీకు సంస్కృతి తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గ్రీకు నాటకాల రచనా శైలిని అనుకరిస్తూ రోమన్ పురాణాలు, చారిత్రక ఘట్టాలను ఇతివృత్తంగా స్వీకరించి, నాటక రచనలు చేశారు. రోమన్ రిపబ్లిక్ అవతరించిన తర్వాత ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వినోద క్రీడలలో నాటక ప్రదర్శన కూడా ఒకటి. అప్పట్లో రోమన్‌ల భాష లాటిన్. ఆయా నాటకాలు లాటిన్ భాషలోనే రాసేవారు. రోమన్ నాటక రచయితల్లో లివియస్ ఆంద్రోనికస్ పితామహుని లాంటివాడు. ఈయన అనేక గ్రీకు నాటకాలను లాటిన్‌లోకి అనువదించాడు. తరువాత మార్కస్ పాక్యులియస్, సేవియస్, ప్లాటస్, చెప్పుకోదగిన వారు. ప్లాటస్ సుమారు 130 నాటకాలు రాసినట్లు తెలుస్తోంది. వీరిలో (రోమన్ నాటక రచయితల్లో) సెనెకాను చివరి వాడిగా చెప్పుకోవచ్చు. ఈయన నీరో చక్రవర్తికి గురువు. నీరో ఆజ్ఞ శిరసావహించి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతటితో రోమన్‌నాటక రంగం అంతరించింది.

**ఫ్రెంచిలో.. విషాద నాటకాలు..**

లాటిన్ భాష నుంచి ఫ్రెంచ్ భాష ఆవిర్భవించింది. ఫ్రాన్స్ దేశంలోనూ నాటక కళ బాగా అభివృద్ధి చెందింది. ఫ్రెంచ్ నాటక రచయితల్లో పియరీ కార్నియవ్, జీన్‌రేసిన్, మోలియర్, వాల్టేర్, రూసో, ఎమిలీజోలా, మేటర్‌విరు, శామ్యూల్ బెకెట్, యూజినీ ఇయనెస్కో, జీన్‌పాల్ సాత్రే, ఆల్బర్ట్‌కామూ వంటి ప్రఖ్యాత రచయితలు ఫ్రెంచ్ నాటకరంగాన్ని సుసంపన్నం చేశారు. జీన్‌రేసిన్ ఫ్రెంచి నాటకాలు గ్రీకు, రోమన్ విషాద నాటకాలకు ధీటైనవని నిరూపించి, అనంతర రచయితలకు మార్గదర్శకుడ య్యారు. ఈయన రాసిన విషాదాంత నాటకాల్లో ఆంద్రోమాన్, బెరినైన్, ఫెడ్రా ప్రసిద్ధమైన నాటకాలు. ఈయన రాసిన ఫెడ్రా అనే నాటకం మన చిత్రాంగి, సారంగధరుల నాటకాన్ని పోలిన టువంటిది. గ్రీకు నాటకం హిప్పోలిటస్ అనే నాటకం ఈ నాటకానికి ఆధారం. మన ఆంధ్రనాటక పితామహుడు ధర్మవరం రామకృష్ణామాచార్యులు రాసిన విషాద సారంగధరం ఈసమయంలో గుర్తుకురాక తప్పదు. సవితి కొడుకును ప్రేమించిన ఫెడ్రా అనే యువతి కథ ఇది. మొలియర్ ప్రపంచ ప్రసిద్ధ హాస్య నాటకకర్తగా పేరు గడించాడు. ఎమిలీజోలా 'నేచురలిజం'ను అనుసరించి, నాటకాలు రాశారు. తరువాత కాలక్రమంలో జర్మన్, అమెరికా, బ్రిటన్, చైనా, జపాన్, రష్యా దేశాలతో పాటు పోలెండ్, ఐర్లాండ్, దేశాల్లో నాటక రంగం పురోభివృద్ధి చెందింది.

**జర్మనీలో జాతీయ నాటకశాల..**

జర్మనీలో 17వ శతాబ్ది ఉత్తరార్ధం వరకు సాంస్కృతిక కార్యకలాపాలకు వేదిక ఏర్పడలేదు. అయినా గ్రీకు, రోమన్ సాంప్రదాయాల పద్ధతిలో నాటకాలు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జర్మనీ దేశపు ప్రసిద్ధ నాటక రచయితల్లో గొట్‌హోల్డ్ ఎఫ్రయిమ్ లెస్సింగ్ ప్రథముడిగా చెప్పుకోవచ్చు. ఈయన తర్వాత క్రిస్టోఫ్ మార్టిన్ వీలాండ్ చక్కటి భాషలో షేక్స్‌పియర్ రాసిన 22 నాటకాలను జర్మనీలోకి అనువదించాడు. జర్మనీలో 1755లో గోతాలో మొదటి జాతీయ నాటకశాల నిర్మించబడింది. తరువాత అన్ని ముఖ్య పట్టణాల్లో నాటకశాలలు వెలిశాయి. జర్మనీలో గెటే షిల్లర్, ఇఫ్‌లాండ్ మొదలైనవారు జర్మనీ నాటక రంగానికి ఇతోధిక సేవ చేశారు. గెటే నాటకాల్లో ప్రసిద్ధమైనది 'డాక్టర్ ఫాస్ట్'. సృష్టి రహస్యాన్ని ఛేదించడానికి తన ఆత్మను సాటన్‌కు అప్పగించడమే ఈ నాటకంలోని ప్రధానాంశం. నవ సమాజాన్ని దృష్టిలో వుంచుకొని 1907లో స్థాపించిన మ్యూనిచ్ ఆర్ట్ థియేటర్‌లో రంగస్థల నిర్మాణాల్లో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. రీన్‌హార్ట్ జర్మనీలో మరొక ప్రసిద్ధ నటుడు. నాటక ప్రదర్శనలో అన్ని శాఖల మీద పట్టు వుండాలన్నది రీన్‌హార్ట్ విశ్వాసం.

**అమెరికాలో.. ఆర్థర్ మిల్లర్‌తోనే ప్రఖ్యాతి..**

అమెరికాకు స్వాతంత్ర్యం లభించిన తరువాతనే నాటక రంగంలో ఆశారేఖలు ప్రసరించాయి. అమెరికా నాటక రంగానికి ప్రఖ్యాతి తెచ్చిన వారిలో ఆర్థర్‌మిల్లర్, సమకాలిక సమస్యలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన రచయిత. 'ది డెత్ ఆఫ్ ఎ సేల్స్‌మెన్' ఈయనకు సుస్థిర స్థానం సంపాదించి పెట్టింది. కొత్త ఒరవడిని సృష్టించినవారిలో ఎల్మర్‌రైస్, నీల్‌సైమన్ ప్రముఖులు. రైస్ రాసిన 'ఆన్‌ట్రయిల్', సైమన్ మధ్యతరగతి మనస్తత్వాన్ని చిత్రీకరించిన 'ఆడ్‌కపుల్, చాప్టర్‌టు' ఆయనకు పేరు తెచ్చాయి.

**బ్రిటన్‌లో.. షేక్స్‌పియర్ నాటకాలు**

బ్రిటన్‌లో నాటక రంగానికి సేవ చేసినవారిలో ప్రథముడు షేక్స్‌పియర్. ఆయన సృష్టించిన పాత్రలు నేటికీ జనసామాన్యంలో శాశ్వతంగా నిలిచిపోయాయి. ఆయన సమకాలీకులు బెన్ జాన్సన్, ఫ్లెచర్. వీరు కూడా నాటక రంగానికి ఎనలేని సేవ చేశారు. బెన్‌జాన్సన్ రాసిన 'వాల్‌పోన్, ది ఆల్ కెమిస్ట్' మొదలైన నాటకాల్లో సుప్రసిద్ధులు. ఈయనను ప్రభుత్వం ఆస్థాన కవిగా నియమించి, ఉపకారవేతనం ఇచ్చింది. సోమర్ సెట్ మామ్ కూడా 19వ శతాబ్దం చివరలో నాటక రచనకు పూనుకున్నాడు. 'లేడీ ఫ్రెడరిక్, మిసెస్‌డాట్' వంటి ఆహ్లాదకర నాటకాలు రచించాడు. 1908లో మామ్ రాసిన నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు. 'ది ఎక్స్‌ప్లోరర్, ది సర్కిల్, ది కాన్‌స్టాంట్ వైఫ్' మొదలైన మామ్ నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు.ఆంగ్ల నాటక రంగంలో ప్రయోగాత్మక నాటకాలు రాసిన వారిలో హెరాల్డ్‌ప్రింటర్ ప్రముఖులు. ఈయన సుమారు 15 నాటకాలు రచించారు. ప్రింటర్ నాటకాలు అబ్బర్డ్ శైలికి చెందినవి. 'ది హోమ్ కమింగ్, సైలెన్స్, బిట్రేయిల్' మొదలైనవి ముఖ్యమైనవి. ప్రింటర్‌కు 2005లో నోబెల్ బహుమతి లభించింది.

**చైనీస్ లిటిల్ థియేటర్ ఉద్యమం..**

చైనాలో 1280 నుంచి నాటక రంగం అభివృద్ధి చెందింది. ఈనాటికీ చైనాలో 14వ శతాబ్దపు సాంప్రదాయ పద్ధతుల్లోనే నాటకాల్ని ప్రదర్శిస్తున్నారు. అలానే నడుస్తున్నాయి కూడా. 19వ శతాబ్దం రెండో భాగంలో 'పెకింగ్ ఒపెరా' అనే నూతన సంగీత బాణీలో నాటక ప్రదర్శనలు ఆరంభమయ్యాయి. అది ఇప్పటికీ ప్రజాదరణ పొందుతోంది. లిటిల్ థియేటర్ ఉద్యమం 1981 తర్వాత చైనాలో ప్రారంభమైంది. ఇది మన వీధి నాటకాల వంటిది. చైనాలో జింగ్ జియాంగ్, శామ్యూల్ బెకెట్, బెర్టోల్ట్ బ్రెక్ట్ మొదలైనవారు ప్రముఖులు. జియాంగ్ రచనల్లో బెకెట్, బ్రెక్ట్ రచనా పోకడలు కనిపిస్తాయి. అధికార పార్టీ ఈయన రచనలను నిషేధించింది. జియాంగ్ రాసిన 'ది అదర్ ఫోర్' నాటకాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2000లో నోబెల్ బహుమతికి ఎంపిక చేసినా ఆయన నిరాకరించారు.

**జపాన్‌లో మూడురకాల ప్రదర్శనలు..**

జపాన్‌లో జిగాకు, బుగాకు, సరుగాకు అనే మూడు రకాల కళా ప్రదర్శనలు చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. ఇప్పుడు బుగాకు పద్ధతి ప్రదర్శనా రూపమే 'ణో' (ఎన్.ఓ.హెచ్) నాటక ప్రక్రియకు ఆధారం. ఇప్పుడు 'ణో' నాటకాలే ప్రదర్శిస్తున్నారు. 20వ శతాబ్దంలో జపాన్ రంగస్థలంలోకి పాశ్చాత్య నాటకాలు ప్రవేశించాయి. జపాన్‌లోని ఫ్రీ థియేటర్ సొసైటీ షేక్స్‌పియర్, ఇబ్సన్, బెర్నార్డ్ షా మొదలైనవారి నాటకాలను అనువదించి ప్రదర్శిస్తోంది.

**అంతిమంగా స్పృశించేది నాటకమే..**

'నాటకాంతం హి సాహిత్యం' అన్నాడు మహాకవి కాళిదాసు. అంటే అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పృశించవలసిన అంకం నాటకమని అర్థం. కవిత్వం, వ్యాసం, కథ.. ఇలా అన్ని సాహిత్య ప్రక్రియలను స్పృశించిన తరువాత మాత్రమే నాటకాన్ని రచించాలన్నాడు. అప్పుడు మాత్రమే నాటక రచనకు నిండుదనం చేకూరుతుందని ఆయన భావన. ప్రపంచ సాహిత్యంలో "మాళవికాగ్నిమిత్రం", "అభిజ్ఞాన శాకుంతలం" వంటి నాటకాల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోయిన కాళిదాసు అభిప్రాయం నూటికి నూరుపాళ్ళు నిజమని ఆధునిక రచయితలు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారు. నాటకానికి అంత శక్తి ఉంది. కాబట్టే, "నాటకం రసాత్మకం కావ్యం" అన్నాడు.

నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువుపట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకొంటూ రంగప్రవేశం చేస్తాయి. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను 'చిందు భాగవతము, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట' అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని అర్థం చేసుకొవచ్చు.

**తెలుగు రాష్ట్రాల్లో..**

ప్రముఖ హాస్య రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం 1889లో నాటక రచన ఆరంభం చేశారు. వీరి నాటకాలలో "గయోపాఖ్యానం" సుప్రసిద్ధమైనది. 1891లో "నాగానంద" ఆంధ్రీకరణతో తెలుగు నాటకరంగంలో అడుగుపెట్టిన వేదం వెంకటరాయశాస్త్రి రచించిన "ప్రతాపరుద్రీయం" బహుళ ఖ్యాతి పొందింది. కల్పనా శక్తి రచయితకు సాహిత్య రంగంలో ఎంతటి ఉన్నత స్థానాన్ని అందిస్తుందో ఈ నాటకమే ఉదాహరణ. ఈ నాటకంలో వీరి కల్పిత పాత్రైన యుగంధర మంత్రి చారిత్రక పురుషుడుగా ఆంధ్ర సారస్వతంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు. అట్లే పేరిగాడు, విద్యానాథుడు, చెకుము కు శాస్త్రి, ఎల్లి మొదలగు పాత్రలు వీరి రచనా చమత్కారం వలన చిరస్మర ణీయమైన పాత్రలుగా రూపొందారు. సుమారు 138 సంవత్సరాల చరిత్ర కలిగిన సురభి కళాకారులు నేటికీ ఎక్కడ నాటకం ఉందంటే అక్కడికి పెట్టేబేడా సర్దుకుని పొట్ట చేతబట్టుకుని వెళ్లి నాటకం ఆడుతున్నారు. ఎక్కడో ఒక మూలనైనా రంగస్థల కళలను ఆదరించే మారాజులు లేకపోతారా అని వారి ధీమా.

**వ్యవహారిక భాషలో సంచలనం..**

1887లో ప్రకటితమైన గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892, ఆగస్టులో విజయనగరంలోని జగన్నాథ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది.

"ప్రతాపరుద్రీయం", "కన్యాశుల్కం" రెండు రాత్రుల రూపకాలు కాగా 1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీనివాసరావుగారు. వీరు అధికంగా చారిత్రక నాటకాలు రచించడంచేత "చారిత్రక నాటక పితామహుడు"గా పేరొందారు. అదేవిధంగా పానుగంటి లక్ష్మీ నరసింహారావు రచించిన తొలి నాటకం "నర్మదా పురుకుత్సీయము" 1900లో ప్రకటితమైంది.

ముప్పైకి పైగా స్వతంత్ర నాటకాలు రచించిన వీరికి షేక్స్పియర్ ఆదర్శం. వీరి వచన రచన వ్యావహారికానికి దగ్గరగా ఉండే సరళ గ్రాంథికం. వీరి రచనలలో లోకోక్తులు, పలుకుబడులు అధికం. వీరి నాటకాలలో "రాధాకృష్ణ", "పాదుకాపట్టాభిషేకం", "కంఠాభరణము" ప్రసిద్ధమైనవి. "కంఠాభరణము" తెలుగులో పరిపూర్ణమైన స్వతంత్ర స్వతంత్ర ప్రహసనము. 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగురాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలకూ వ్యాపించాయి.

**పెన్షన్ ఇచ్చి గౌరవించాలి..**

సినిమాకి ముందు నాటకాలకు విపరీతమైన ఆదరణ ఉండేది. విలియం షేక్స్పియర్ వంటి ఆంగ్ల కవులు విషాదానికి, హాస్యం జోడించి రచనలు చేశారు. ప్రస్తుతం నాటకాలు ఒకవైపు ప్రేక్షకుల ఆదరణ లేక, మరోవైపు ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేక ఉనికిని కోల్పోతున్నాయి. కళాకారులు కూడా ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు నాటకాలను ప్రోత్సహించాలి. కళాకారులకు తగిన గౌరవం ఇవ్వాలి. వారికి అధిక మొత్తంలో పెన్షన్ ఇవ్వాలి.